వాళ్లంతా పేదవారు... రాజకీయం చేయకండి

హత్రాస్ బాధితులను పరామర్శించిన రాహుల్

02





కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శనివారం, 6 జూలై 2024



ఏపీలో ఎమ్మెల్సీల ఏకగ్రీవ ఎన్నిక

02






సంపుటి: 14, సంచిక: 92, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## నేడు తెలుగు రాష్ట్రాల...
# ముఖ్యమంత్రుల భేటీ

### నీటి వివాదాలు నదీ జలాల వాటాల గొడవలు డిస్కంలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గొడవ వంటివి సీఎంల భేటీలో ప్రస్తావన







**ప్రగతి భవన్‌లో అధికారుల ఏర్పాట్లు పూర్తి**

**విభజన సమస్యలపై చర్చించే అవకాశం**

**షెడ్యూలు 9, 10 సంస్థల విభజనపై చర్చ**

**విద్యుత్తు సంస్థల బకాయిలపైనా చర్చలు**

**అజెండా ఏంటి అనే దానిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది**

**హైదరాబాద్ జూలై 5(నిఘా న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి సమయం దగ్గర పడుతోంది. ఇప్పటికే ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోవైపు హస్తిన పర్యటన ముగించి హైదరాబాద్‌లో అడుగుపెట్టనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు. ఇక, నేడు ప్రజా భవన్ వేదికగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్య మంత్రులు సమావేశం కాబోతున్నారు. ఈ నెల ఆరో తేదీన భేటీ అవుదామనే ప్రతిపాదనను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు. ఏపీ సీఎం దానికి అంగీకరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి, అయితే, ఈ భేటీలో ఏ అంశాలపై చర్చ సాగనుంది అనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన బకాయిలు ఏమున్నాయనే కోణంలో ఏపీ ప్రభుత్వం సమాచారాన్ని సేకరిస్తున్నట్టు తెలుస్తోంది. షెడ్యూల్ 9,10 పరిధిలోని సంస్థల విభజన, ఆస్తుల పంపకాల వంటివి ఇంకా తేలాల్సి ఉంది. ఆర్టీసీ ఆస్తుల విభజన జరగకపోవడం కీలకమైన వ్యవహారంగా ఉంది. అలాగే ట్రాన్స్ కో, ఉన్నత విద్యా మండలి, పట్టాణభివద్ధి శాఖ పరిధిలోని ఏపీ హౌసింగ్ బోర్డు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏపీకి రావాల్సి ఉంది. ఈ అంశాలపై ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్టు సమాచారం. ప్రస్తుతం మిగతా2లో..


## నీట్‌ను రద్దు
# చేయలేం

### సుప్రీంలో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్రం




*న్యూఢిల్లీ జూలై 5(నిఘా న్యూస్):* నీట్ యూజీ పరీక్షను రద్దు చేయలేమని కేంద్రం స్పష్టం చేసింది. నీట్ పరీక్ష రద్దును వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. పరీక్ష గోప్యతకు భంగం కలిగినట్లు సరైన ఆధారాలు లేనందున మొత్తం పరీక్షను రద్దు చేయడం సహేతుకం కాదని పేర్కొంది. పారదర్శకంగా పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు కేంద్రం న్యాయస్థానానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్ లీకేజీలో నిందితులను అరెస్టు చేశామని ఈ అంశం పై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించామని తెలిపింది. భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లేవని మొత్తం నీట్ పరీక్షను రద్దు చేయడం సరికాదని చెప్పింది.

## తెలంగాణ సిఇవోగా
# సుదర్శన్ రెడ్డి



*హైదరాబాద్ జూలై 5(నిఘా న్యూస్):* తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)గా సుదర్శన్‌రెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఈసీ ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుత సీఈవో వికాస్ రాజ్‌ను ఈసీ రిలీవ్ చేసింది. నూతన సీఈవోగా నియమితులైన సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం జీఏడీ ముఖ్యకార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం జీఏడీ సర్వీసెస్‌లో సుదర్శన్ రెడ్డి విధులు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.




## ఎయిర్టెల్ కస్టమర్ల
# డాటా హ్యాక్

### డేటా ఉల్లంఘన ఆరోపణలపై దర్యాప్తు చేస్తామన్న ఎయిర్‌టెల్

*న్యూఢిల్లీ జూలై 5(నిఘా న్యూస్):* భారతదేశంలోని టాప్ టెలికాం కంపెనీల్లో ఒకటిగా పరిగణించబడుతున్న ఎయిర్‌టెల్ ప్రస్తుతం వార్తల్లో నిలిచింది. ఇటీవల రీఛార్జ్ ప్లాన్ లను పెంచిన సంగతి తెలిసిందే. కానీ ప్రస్తుతం కంపెనీకి చెందిన 37 కోట్ల మిగతా2లో..

## విషవాయువు పీల్చి
# ఐదుగురు మృతి



*ఛత్తీస్‌గఢ్ జూలై 5(నిఘా న్యూస్):* ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జంజ్‌గిర్- చంపా జిల్లా కికిర్దా గ్రామంలో బావిలో విషవాయువులు పీల్చడంతో ఐదుగురు మతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం ఉదయం బావిలో పడిపోయిన చెక్క స్ట్రిప్ తీసేందుకు ప్రయత్నించి మతి చెందినట్లు తెలుస్తోంది. ఓ చెక్క స్ట్రిప్ బావిలో మిగతా2లో..

## ఎర్రచందనం స్మగ్లింగ్‌లో...
# పెద్ద తలకాయలను పట్టండి

### డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలు



**అమరావతి జూలై 5(నిఘా న్యూస్):** అరుదైన ఎర్రచందనాన్ని విదేశాలకు అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంలో పెద్ద తలకాయలను పట్టుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధానికి నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్రచందనం డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 158 దుంగలు దొరికాయని, వాటి విలువ రూ. 1.6కోట్లు ఉంటుందని అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. శేషాచలం మిగతా2లో..



## సరిదిద్ద లేనంత
# నష్టం జరిగింది

### ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుంది

### ఏపీని గ్లోబల్ లీడర్ గా తయారు చేయడమే లక్ష్యం

### చిట్ చాట్ లో ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి

**అమరావతి జూలై 5(నిఘా న్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీలో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుందని అన్నారు. ఏపీ గ్లోబల్ లీడర్ గా తయారు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి మిగతా2లో..

## పార్ధీ గ్యాంగ్‌పై
# పోలీసుల కాల్పులు

### అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు



*హైదరాబాద్ జూలై 5(నిఘా న్యూస్):* దోపిడీలకు పాల్పడుతున్న పార్థి గ్యాంగ్‌ను తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో గాల్లోకి కాల్పులు జరిపారు. హైదరాబాద్ శివారు పెద్ద అంబర్‌పేట సమీపంలో ఔటర్ రింగురోడ్డు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇటీవల జాతీయ రహదారిపై పార్కింగ్ వాహనాలే లక్ష్యంగా వరుస చోరీలు జరుగుతున్నాయి. దీంతో నల్గొండ పోలీసులు అప్రమత్తమై నిఘా పెట్టారు. ఆ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ప్రత్యేక మిగతా2లో..

## బ్రిటన్ ఎన్నికల్లో...
# రిషి సునాక్ ఓటమి

### బ్రిటన్‌లో లేబర్ పార్టీ అద్భుత విజయం

### స్టార్మర్‌కు ప్రధాని మోదీ అభినందనలు



*న్యూఢిల్లీ జూలై 5(నిఘా న్యూస్):* బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అద్భుత విజయం సాధించింది. 14 సంవత్సరాల కన్జర్వేటీవ్ పార్టీ పాలన ముగిసింది. లేబర్ పార్టీ విజయంలో ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ కీలక పాత్ర పోషించా రు. 650 సీట్లు ఉన్న పార్లమెంట్‌లో లేబర్ పార్టీ ఇప్పటివరకు 412 స్థానాలను గెలుచుకుంది. రెండు శతాబ్దాల చరిత్రలో కన్సర్వేటీవ్ మిగతా2లో..

# బీహార్‌లో 16 మంది ఇంజనీర్ల సస్పెన్షన్

### ఇటీవల వరుసగా కూలుతున్న వంతెనలు



**లక్నో,జూలై 5(నిఘా న్యూస్):** బీహార్‌లో గడచిన 15 రోజుల్లో పది వంతెనలు కూలిపోయిన పర్యవసానంగా రాష్ట్ర జల వనరుల శాఖ ఇంజనీర్లు 16 మందిని సస్పెండ్ చేసినట్లు ఆ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. బీహార్ అభివృద్ధి విభాగం కార్యదర్శి చైతన్య ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ దీనిని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విషయంగా పరిగణిస్తున్నదని చెప్పారు. వంతెనల నిర్మాణానికి బాధ్యులైన కాంట్రాక్టర్ల జాడ తీస్తామని, వారిపై చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని శరణ్ జిల్లాలో గురువారం పదవ వంతెన కూలిపోయింది. గడచిన 24 గంటల్లో శరణ్ జిల్లాలో కూలిన మూడవ వంతెన మిగతా2లో..

## ఫార్మా రంగానికి
# కేంద్రంగా హైదరాబాద్

### పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు


### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



*హైదరాబాద్ జూలై 5(నిఘా న్యూస్):* నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు జరుగుతు న్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఫార్మా క్లస్టర్లను ఓఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ రంగంలో కొత్త మిగతా2లో..

# నేడు తెలుగు రాష్ట్రాల... ముఖ్యమంత్రుల భేటీ

(మొదటిపేజీ తరువాయి)



ఏపీ ప్రభుత్వం పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న క్రమంలో తెలంగాణ నుంచి రావాల్సిన నిధుల్లో కొంత మొత్తం వచ్చినా ఏపీకి కాస్తో కూస్తో ఆర్థిక ఊరట ఉంటుందనేది ప్రభుత్వ పెద్దల భావనగా ఉందట,దీంతో పాటు రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాలు. నదీ జలాల వాటాల గొడవలు డిస్కంలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గొడవ వంటివి కూడా సీఎంల భేటీలో ప్రస్తావనకు తెచ్చేలా ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఇప్పటికీ కొంత మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అక్కడి వారు ఇక్కడ, ఇక్కడి వారు అక్కడ అనే రీతిలో పని చేస్తున్నారు. ఏపీకి అలాట్ చేసిన వారు కూడా తెలంగాణలో పని చేస్తున్న పరిస్థితి. అలాంటి వారి విషయంలో ఏం చేయాలనే దానిపై క్లారిటీకి రావాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఏపీ నుంచి తమను రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగుల కోరుతున్నారు. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నారు. సచివాలయం, హెచ్వోడీలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని కోరారు.

ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు, సీనియార్టీ కొల్పోయినా ఫర్వాలేదని, తమను తమ రాష్ట్రానికి పంపాలని తెలంగాణ ఉద్యోగులు అంటున్నారు. విభజన జరిగి పదేళ్లయినా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపక పోవడంపై తెలంగాణ ఉద్యోగుల ఆవేదన చెందుతున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని రెండు రాష్ట్రాల సీఎంలను అభ్యర్థిస్తున్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. ఈ విషయం మీద సీఎంల భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇక అన్నింటికంటే ముఖ్యం, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రతి అంశంలోనూ గొడవలు పడుతూ ఉంటే కేంద్రం జోక్యం అనివార్యమవుతుంది. దీంతో పరిస్థితి మరింత జఠిలం కావడం తప్ప సమస్య సులువుగా పరిష్కారం కాదనేది ప్రభుత్వ పెద్దల ఆలోచన. దీంతో ముందుగా ఈజీగా సాల్వ్ అయ్యే పరిష్కారాలేంటో చూసుకుని వీలైనంత త్వరగా మెజార్టీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తుందట అయితే, ఈ భేటీలో రెండు రాష్ట్రాల సీఎంలతో పాటు ఇంకా ఎవరెవరు పాల్గొంటారు. అజెండా ఏంటి అనే దానిపై మాత్రం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

## సరిదిద్ద లేనంత నష్టం జరిగింది



(మొదటిపేజీ తరువాయి)

లేనన్ని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి. కష్ణా గోదావరి నదులు రాష్ట్రం గుండా వెళ్తున్నాయి. ఒక్క గోదావరి నది నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రం పాలు అవుతుంది. ఆ నీటిని వినియోగించుకుంటే దక్షిణాది మొత్తానికి నీటిని ఇవ్వొచ్చని తెలిపారు.కేంద్రం నుంచి ఎలాంటి పదవులు ఆశించలేదు. పదవుల కోసం డిమాండ్ చేయలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. వాజ్ పేయి హయాంలో ఏడు మంత్రి పదవులు ఇస్తామన్న తీసుకోలేదు. ఒక్క స్పీకర్ మాత్రమే తీసుకున్నామన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవి అడగలేదు, వాళ్ళు ఇస్తామనలేదని తెలిపారు. తమకిచ్చిన మంత్రి పదవుల పట్ల తాము సంతోషంగా ఉన్నామని అన్నారు. మరోవైపు ఐదేళ్ల జగన్ పాలన వల్ల అమరావతి ప్రాముఖ్యత తగ్గింది. అమరావతికి ప్రాముఖ్యత తీసుకు వచ్చేలా పనిచేస్తామన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా కావాల్సిన మౌలిక వసతుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. దశల వారిగా నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు చంద్రబాబు. ఐదేళ్లలో శాశ్వత అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో నైపుణ్య గణన చేపడతామని అందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అంతేకాకుండా మానవ వనరులను మూలధన వనరులుగా మార్చి సంపద సష్టిస్తామని చెప్పారు. అమరావతి నిర్మాణం నిరంతర ప్రక్రియ, మరోవైపు తెలంగాణ సీఎం రేవంత్ తో సమావేశంలో ఇరు రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇస్తూ సమస్యలు పరిష్కరించుకోవలనేది తమ లక్ష్యమని తెలిపారు. ఏపీలో పెట్టుబడులకు ఇబ్బంది లేదు. ఈ ఏడాది దావోస్ కి వెళ్తా ఏపీకి పెట్టుబడులు తెస్తామని చంద్రబాబు చెప్పారు.

## వాళ్లంతా పేదవారు...
# రాజకీయం చేయకండి

**హత్రాస్ బాధితులను పరామర్శించిన రాహుల్**



**లక్నో జూలై 5(నిఘా న్యూస్):** లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ శుక్రవారం హత్రాస్‌ను సందర్శించి, తొక్కిసలాట మృతుల కుటుంబాలను పరామర్శించారు. మతపరమైన కార్యక్రమానికి తగిన పోలీసు ఏర్పాట్లు చేయలేదని, ఇదే తొక్కిసలాటకు దారితీసిందని మృతుల బంధువులు చెప్పారని ఆయన తెలిపారు. ఈ విషాదాన్ని రాజకీయం చేయదలచుకోలేదని రాహుల్ గాంధీ అన్నారు. కాగా మృతుల కుటుంబాలకు మరింత పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది బాధాకరమైన సంఘటన. చాలా మంది మరణించారు. నేను ఈ విషయాన్ని రాజకీయ కోణం నుండి చెప్పదలచుకోలేదు, కానీ పరిపాలనలో లోపాలు ఉన్నాయి, ముఖ్యమైన విషయం ఏమిటంటే, వారు పేదవారు కాబట్టి గరిష్ట పరిహారం ఇవ్వాలి. నష్టపరిహారం విషయంలో జాప్యం జరిగితే ఎవరికీ ప్రయోజనం ఉ ఒడదని యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని కోరుతున్నాను వారు షాక్‌లో ఉ న్నారు, నేను వారి పరిస్థితిని అర్థం చేసుకోవాలనుకున్నానని రాహుల్ గాంధీ సమావేశం అనంతరం తెలిపారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్‌లో...
## పెద్ద తలకాయలను పట్టండి



(మొదటిపేజీ తరువాయి)

అడవుల్లో నరికేసిన ఎర్రచందనం దుంగలను ఎక్కడెక్కడ దాచారో గుర్తించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఎర్రచందనం స్మగ్లర్ల నెట్‌వర్క్‌ను నడిపిస్తున్న సూత్రధారులను పట్టుకోవాలని నిర్దేశిరచారు. రవాణా దశలో, దాచి ఉంచిన దగ్గరో పట్టుకోవడంతో పాటు ఎర్రచందనం కూలీలు, రవాణా దారులను తెరవెనుక ఉండి నడిపిస్తున్నవాళ్లను గుర్తించి అరెస్టు చేయాలన్నారు. ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలపై చర్చించారు. నమోదైన కేసుల్లో ఎన్నింటిలో శిక్షలు పడ్డాయో, ఎన్ని కేసులు వీగిపోయాయో వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాలు, నేపాల్‌లో పట్టుబడ్డ కేసుల్లో అక్కడ ఉండిపోయిన ఎర్రచందనం దుంగలను తిరిగి తెచ్చుకోవడం పైనా దృష్టి పెట్టాలన్నారు.

## విషవాయువు పీల్చి
# ఐదుగురు మృతి



(మొదటిపేజీ తరువాయి)

పడిపోవడంతో దానిని తీసేందుకు జైస్వాల్ అందులోకి దిగాడు. జైస్వాల్ ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు బావిలోకి చూశారు. అయితే అతను స్పృహ తప్పి పడినట్లు కనిపించడంతో సమీపంలో ఉన్న పటేల్ కుటుంబానికి చెప్పారు. బావిలో స్పృహ తప్పి పడిన జైస్వాల్‌ను కాపాడేందుకు పటేల్ కుటుంబంలో మరో ముగ్గురు బావిలోకి దిగారు. కొంత సమయం తర్వాత ఈ ముగ్గురిని కూడా ఎంత పిలిచినా పలకక పోవడంతో ఇద్దరి కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే రక్షించే ప్రయత్నంలో చంద్ర కూడా స్పృహ తప్పి పడిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బిలాస్‌పూర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజీవ్ శుక్లా తెలిపిన వివరాల ప్రకారం బావిలోపల విషవాయువు ఉందని, ఆ గాలి పీల్చడంతో ఊపిరిఆడక ఐదుగురు మతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించాడు. వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ బందం సభ్యులు ఆ బావి నుంచి ఐదుగురు మతదేహాలను బయటకు తీశారు. మతులు రామచంద్ర జైస్వాల్, రమేష్ పటేల్, రాజేంద్ర పటేల్, జితేంద్ర పటేల్, టికేశ్వర్ చంద్రగా గుర్తించారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫార్మా రంగానికి కేంద్రంగా హైదరాబాద్

(మొదటిపేజీ తరువాయి)



విధానాలు తీసుకువస్తామని తెలిపారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైటెక్స్ లో ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీదర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫార్మా రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ విదేశాలకు హైదరాబాద్ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పెట్టుబడిదారులకు అన్ని రకాల సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. టెక్నాలజీ అభివృద్ధిలో ఏఐ ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. 73వ ఫార్మా కాంగ్రెస్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అంశాలు మాట్లాడారు. దేశంలో 35 శాతం ఫార్మా ఉ త్పత్తులు తెలంగాణ నుంచే ఉన్నాయని అది రాష్ట్రానికి గర్వకారణమని భట్టి అన్నారు. ప్రతి ఏటా 50వేల కోట్ల విలువైన మెడిసిన్ ఎగుమతి చేస్తున్నాం అన్నారు. కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో అసమానమైన చురుకుదనం ప్రదర్శించి, అవిశ్రాంతంగా శ్రమించారని ఫార్మసిస్టుల సేవలను ఆయన కొనియాడారు. ఫార్మా పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు. హైదరాబాద్ బిర్యానీకి ప్రసిద్ధి, ఇప్పుడు బిర్యానీతోపాటు బయో ఫార్మా ఉత్పత్తులకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. అందరికీ ఆరోగ్యం అందుబాటులో తీసుకొస్తే ధృఢమైన ప్రపంచాన్ని నిర్మించగలమన్నారు. బౌల్ అఫ్ ఫార్మ గా హైదరాబాద్ స్థిరపడిందన్నారు. సుగంధ ద్రవ్యాలను సరఫరా చేసే స్థాయి నుంచి మానవ జీవితాలను కాపాడే మందుల సరఫరా దశకు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఫార్మా రంగంలో అనేక ఆవిష్కరణలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది అన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దేశ, విదేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఏఐను అందిపుచ్చుకోవడానికి తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్ నిర్మించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దాంతో హైదరాబాద్‌కు ఎన్నో ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. గ్రావిరీణ ప్రాంతాల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సామాజిక బాధ్యతలో భాగంగా తోడ్పాటు అందించాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు.

# బీహార్‌లో 16 మంది ఇంజనీర్ల సస్పెన్షన్

(మొదటిపేజీ తరువాయి)



అది. కూలిపోయిన పది వంతెనలు శివన్, శరణ్, మధుబని, అరారియా, తూర్పు చంపారణ్, కిషన్‌గంజ్ జిల్లాలో ఉన్నాయి. 'అన్ని పాత వంతెనలపై సర్వే చేయాలని, తక్షణ మరమ్మతులు అవసరమైన వాటిని గుర్తించాలని బుధవారం సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అధికారులను ఆదేశించారని ఉ ప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి విలేకరులకు తెలియజేశారు. వంతెనలు కూలి పోవడంపై దర్యాప్తు సాగుతోందని ఆయన చెప్పారు. కాగా, జూన్ 18 నుంచి బీహార్‌లో 12 వంతెనలు కూలిపోయాయని ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ ఆరోపించారు. 'జూన్ 18 నుంచి బీహార్‌లో 12 వంతెనలు కూలిపోయాయి. బీహార్‌లో ఈ సంఘటనలపై ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇద్దరూ మౌనం వహించారు. సత్పరిపాలన, అవినీతి రహిత ప్రభుత్వం ప్రకటనలకు ఏమైందని తేజస్వి 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రతి శాఖలో అవినీతి ఎంతగా ప్రబలిపోయిందో ఈ సంఘటనలు సూచిస్తున్నాయి' అని తేజస్వి ఆరోపించారు. బీహార్ రోడ్డు నిర్మాణ శాఖ ఒక వంతెన నిర్వహణ విధానాన్ని సిద్ధం చేసి, సాధ్యమైనంత త్వరగా తన ప్లాన్‌ను రూపొందించవలసిందిగా గ్రావిరీణ పనుల శాఖను కోరింది. తేజస్వి యాదవ్ 15 నెలలకు పైగా గ్రావిరీణ పనుల శాఖను నిర్వహించినప్పుడుఈ పరిస్థితిని సరిదిద్దేందుకు ఏవిరీ చేయలేదని రాష్ట్ర గ్రావిరీణ పనుల శాఖ మంత్రి అశోక్ చౌదరి విమర్శించారు. పూర్వపు మహా ఘట్‌బంధన్ ప్రభుత్వ హయాంలో 15 నెలలకు పైగా తాను ఈ మంత్రిత్వశాఖను నిర్వహించిన విషయాన్ని ఆర్‌జెడి నేత (తేజస్వి యాదవ్) గుర్తుంచుకోవాలి. అప్పుడు ఆయన ఏమి చేశారు. ఈ సంక్షోభానికి పూర్వపు ఆర్‌జెడి సారథ్య బీహార్ ప్రభుత్వాన్ని, ఆయనను బాధ్యులను చేయాలని అశోక్ చౌదరి అన్నారు.

## బ్రిటన్ ఎన్నికల్లో...
# రిషి సునాక్ ఓటమి

(మొదటిపేజీ తరువాయి)



పార్టీ ఘోర ఓటమిని చవిచూసింది. లేబర్ పార్టీ విజయంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. బ్రిటన్ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధించిన లేబర్ పార్టీ ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. అలాగే కన్జర్వేటీవ్ పార్టీ ఓటమికి సంబంధించి బ్రిటన్ మాజీ పీఎం రిషి సునాక్ నాయకత్వాన్ని కొనియాడారు. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో రిషి సునాక్ కీలక పాత్ర పోషించారని మోదీ



పేర్కొన్నారు. కీర్ స్టార్మర్ అద్భుతమైన విజయం సాధించారని, రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి నిర్మాణాత్మక సహకారం కోసం ఎదురు చూస్తున్నట్లు ప్రధాని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు. గత ప్రధాని రిషి సునాక్‌పై ప్రశంసల వర్షం కురిపించారు ప్రధాని మోదీ. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు రిషి సునాక్ క్రియాశీలక సహకారం అందించారని అతని నాయకత్వం అద్భుతమైనదని మరో ట్వీట్‌లో పేర్కొన్నారు ప్రధాని మోదీ. బ్రిటన్ ఎన్నికల్లో ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు కన్జర్వేటీవ్ పార్టీ నేత రిషి సునాక్ చెప్పారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన లేబర్ పార్టీకి అభినందనలు తెలిపారాయన. లేబర్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేశారు.

## పార్థీ గ్యాంగ్‌పై పోలీసుల కాల్పులు



(మొదటిపేజీ తరువాయి)

బృందాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం తెల్లవారు జామున పెట్రోలింగ్ పోలీసులు దొంగల ముఠాను గుర్తించి వెంబడించారు. ఈ క్రమంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చాక ఇక్కడి పోలీసులను అప్రమత్తం చేశారు. దొంగలను పట్టుకునేందుకు రాచకొండ, నల్గొండ పోలీసులు సంయుక్తంగా యత్నించారు. పెద్దఅంబర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ వద్దకు వచ్చేసరికి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు కత్తులతో ఎదురుదాడి చేయడంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

దోపిడీలకు పాల్పడుతున్న ముఠాను పట్టుకునే క్రమంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన హైదరాబాద్ శివారు పెద్ద అంబర్ పేట ఓఆర్ఆర్ వద్ద శుక్రవారం జరిగింది. మహారాష్ట్రకు చెందిన పార్థి గ్యాంగ్ నగర శివారు ప్రాంతాలు, ఒంటరిగా ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీలకు పాల్పడ్డారు. నల్గొండ సీసీఎస్ పోలీసులు వీరిపై నిఘా ఉంచి వీరిని పట్టుకునేందుకు యత్నించారు. ఇదే క్రమంలో పక్కా సమాచారంతో వారిని గుర్తించి పట్టుకునేందుకు ఛేజ్ చేస్తుండగా దుండగులు పోలీసులపై కత్తులతో దాడికి తెగబడ్డారు. ఈ క్రమంలో వారిని కట్టడి చేసేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం నలుగురు గ్యాంగ్ సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని నల్గొండకు తరలించారు. దీనిపై విచారణ చేస్తున్నామని త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్పీ తెలిపారు.

## ఎయిర్టెల్ కస్టమర్ల డాటా హ్యాక్




(మొదటిపేజీ తరువాయి)

మందికి పైగా వినియోగదారుల డేటాను తాను దొంగిలించానని ఓ హ్యాకర్ పేర్కొన్నాడు. కస్టమర్ల వ్యక్తిగత వివరాలను ప్రముఖ హ్యాకింగ్ ఫోరమ్‌లో విక్రయానికి ఉంచుతున్నట్లు ఓ హ్యాకర్ తాజాగా ప్రకటించాడు. దీంతో ఒక్కసారిగా వినియోగదారులు కంగారు పడ్డారు. ఇది భారతదేశంలో ఆందోళన కలిగించే అంశంగా మారింది. తాజాగా ఈ ప్రకటనపై ఎయిర్‌టెల్ స్పందించింది.ఎయిర్‌టెల్ ఇండియా డేటా ఉల్లంఘన ఆరోపణలపై స్పందిస్తూ తాము క్షుణ్ణంగా దర్యాప్తు చేశామని, ఎయిర్‌టెల్ సిస్టమ్‌ల నుంచి ఎటువంటి ఉల్లంఘన జరగలేదని నిర్ధారిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. డార్క్ వెబ్ ఇన్‌ఫార్మర్ ద్వారా వెలువడిన తప్పుడు డేటా ఉల్లంఘనగా దీన్ని అభివర్ణించింది. దీంతో ఎయిర్ టెల్ యూజర్లు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే అంతకు ముందు డార్క్ వెబ్‌లో ఓ పోస్ట్ ప్రకారం, అనే మారుపేరుతో హ్యాకర్ 37.5 కోట్ల మంది ఎయిర్‌టెల్ ఇండియా కస్టమర్ల మొబైల్ నంబర్, పుట్టిన తేదీ, తండ్రి పేరు, ఆధార్ ఐడీ, ఇమెయిల్ ఐడీ, ఇతర వివరాలతో కూడిన డేటాబేస్‌ను విక్రయానికి ప్రయత్నించాడు. క్రిప్టోకరెన్సీలో చెల్లించాల్సిన దీనికి 41 లక్షల రేటు పెట్టాడు. దీంతో కస్టమర్లు కంగారు పడ్డారు. స్పందించిన టెలికాం కంపెనీ తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నాడని ప్రకటించింది.

## ఏపీలో ఎమ్మెల్సీల ఏకగ్రీవ ఎన్నిక



**అమరావతి జూలై 5(నిఘా న్యూస్):** ఎమ్మెల్సీలుగా సి. రామచంద్రయ్య, పి. హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ పదవుల కోసం వీరు నామినేషన్ దాఖలు చేశారు. ఇతర నామినేషన్లు దాఖలు కాకపోవడంతో ఈ ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిజర్నింగ్ అధికారి ప్రకటించారు.



నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల గోవర్ధన్ రెడ్డి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గి సందర్శించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

*-నారాయణపేట, జూలై 5 (నిఘా న్యూస్):*

## బోనాల జాతరకు నిధులు ఇవ్వండి

### సైదాబాద్ కార్పొరేటర్ అరుణ



**సైదాబాద్, జూలై 5 (నిఘా న్యూస్):** సైదాబాద్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అరుణ ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీని కలిశారు. డివిజన్ పరిధిలోని బోనాల జాతరను పురస్కరించుకొని ఆలయాలకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు. గత సంవత్సరం దరఖాస్తు చేసుకునే ఆలయ కమిటీలకు ఏడాది కూడా నిధులు మంజూరు చేసేలా చూడాలని కోరారు.

## ఇండోర్ స్టేడియంను సందర్శించిన జోనల్ కమిషనర్



**ఉప్పల్, జూలై 5 (నిఘా న్యూస్):** ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ పాటిల్ శుక్రవారం జీ హెచ్ఎంసి స్పోర్ట్స్ అండ్ ఎస్టేట్స్ కు సంబంధించిన ఉప్పల్ సర్కిల్ లోని ఇండోర్ స్టేడియం ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, స్పోర్ట్స్ ఏడి వెంకట్ రెడ్డి, హెల్త్ అండ్ శానిటేషన్ డి.ఈ చందన, శానిటరీ సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎస్ఐల బదిలీలు

**ఉప్పల్, జూలై 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ల ను బదిలీ చేస్తూ రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేశారు. ఎం.మధుసూదన్ ను మహేశ్వరం పోలీస్ స్టేషన్ కు, యు రమేష్ ను నాగోల్ పోలీస్ స్టేషన్ కు, బి నెహ్రూ ను హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు, ఎస్ కోటేశ్వర్ రావు ను బాలాపూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ రాచకొండ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిని సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ చేశారు. కాగా ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న వి.చిరంజీవి, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న టీ మధు, వనస్థలిపురంలో పనిచేస్తున్న ఏ.మాధవరెడ్డి, భువనగిరి ఎస్ఓటి లో పనిచేస్తున్న జి.రఘురాములు తదితర ఎస్సైలు ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

### మినీ హబ్ ను ప్రారంభించాలని ఆదేశం



**ఉప్పల్, జూలై 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోర్టు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.నూతనంగా ఏర్పాటు చేసిన మినీ హాబ్ పరిశీలించి టిపా స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్ ఏర్పాటు చేసి త్వరగా మినీ హబ్ ప్రారంభించాలని డిఎంహెచ్ రఘునాథ్ స్వామికి సూచించారు. అనంతరం లేబర్ రూమ్ ని తనిఖీ చేసి గర్భిణీల కోసం హైడ్రాలిక్ డెలివరీ బెడ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. డెంగ్యూ నిర్ధారణ కోసం మిషన్ ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రఘునాథ స్వామి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నారాయణ రావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకళ,డాక్టర్ సంధ్యరాణి,డాక్టర్ గీత, డాక్టర్ సరస్వతి డాక్టర్ కౌశిక్, కొట్యానాయక్, ఎంఆర్ఓ వాణి రెడ్డి, ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ సౌందర్యలత సూపెర్వైజర్ ప్రకాష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముట్టడి




**పహాడీ షరీఫ్, జూలై 5 (నిఘా న్యూస్):** నిరుద్యోగులకు బాసటగా బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కొంగరకలాల్లోని జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. నిరుద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఐదు లక్షల విద్యా భరోసా కార్డు ఇవ్వాలని, ఉద్యోగం లేని ప్రతి నిరుద్యోగికి వడ్డీలేని రుణం ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ నుంచి బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోడ హరికృష్ణ నేత, నాయకులు నాగార్జున మురళి సుమిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్లను తరిమేస్తేనే సింగరేణికి మనుగడ

### కేంద్రం దిగిరాకుంటే నిరవధిక సమ్మె తప్పదు

### కలెక్టరేట్ ముట్టడి విజయవంతం






**కొత్తగూడెం, జూలై 5 (నిఘా న్యూస్):** తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఉద్యమాల ద్వారా తిప్పికొట్టి సంస్థను పరిరక్షించుకోవాలని వామపక్షా, కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకొని సింగరేణి సంస్థకు భేషరతుగా అప్పగించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు, అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించి నాలుగు గంటలపాటు నిరవధికంగా ధర్నా చేశారు. కొత్తగూడెం రీజియన్ పరిధిలోని కొత్తగూడెం, కార్పోరేట్, మణుగూరు, ఇల్లందు ఏరియాల నుంచి కార్మికులు, పార్టీల కార్యకర్తలు వందలాదిగా తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీపీఐ(ఎంఎల్) పార్టీల జిల్లా నాయకులు ఆవునూరి మధు, జాటోత్ కృష్ణ, ఏఐటియుసి నాయకులు మిర్యాల రంగయ్య, సిఐటియు నాయకులు మంద నర్సింహారావు, ఇఫ్టూ నాయకులు యాకూబ్ షావలి, రాంసింగ్ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశసంపదను కొల్లగొట్టి కార్పోరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తంచేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించిందని, తాజాగా బొగ్గు పరిశ్రమలను ప్రైవేటుపరంచేసే నిర్ణయం తీసుకుందన్నారు. సింగరేణి సంస్థను పరిరక్షించుకునేందుకు భవిష్యత్తులో జరిగే సింగరేణి బచావో ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారుస్తామని, ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. అనంతరం డిమాండ్ల వినతిపత్రాన్ని అధికారులకు అందించారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, డి.శంకర్, దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, జి.వీరస్వామి, వై.రాంగోపాల్, వి.మల్లి కార్జున్రావు, ఎస్.వి.రమణమూర్తి, భూక్య దస్రు, కొమారి హన్మంతరావు, గెద్దాడు నగేష్, జక్కుల రాములు, వి.పద్మజ, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ఎండి. నజీర్, బందం నాగయ్య, గోవిందు, జె. గట్టయ్య, కె. రాములు, ఐలయ్య, సిపిఎం, సిఐటియు నాయకులు బి.మధు, కె. బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, నఖి, వీరన్న, సత్య, కొండబోయిన వెంకటేశ్వర్లు, లక్ష్మి, వెంకటమ్మ, పద్మ, విజగిరి శ్రీనివాస్, భూక్య రమేష్, ఎమ్మెల్ పార్టీలు, ఇఫ్టూ సంఘాల నాయకులు గౌని నాగేశ్వర్రావు, మధుసూదన్రెడ్డి, వెంకటమ్మ, ముత్యాల సత్యనారాయణ, వైఎస్.రెడ్డి, మోత్కూరి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివశంకర దేవాలయంలో ఈటల పూజలు





**ఉప్పల్, జూలై 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ, అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఉప్పొజి బలవంత చారి ఈటల రాజేందర్ ను పూర్ణకుభంతో స్వాగతం పలికారు, ఈ కార్యక్రమం లో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటా చారి,మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, రాష్ట్ర బిజెపి మహిళా మోర్చ అధ్యక్షులు డాక్టర్ శిల్ప రెడ్డి,ఉప్పొజి రాజు గొపాల్ చారి, శ్రీనివాస్, మధు, పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి, పురుషోత్తమ చారి, శ్రీనివాస్, శ్రీధర్, రాజ మలేష్ చారి,చంద్రమౌళి,రావిందర్ రెడ్డి, శామిర్ పేట ధర్మ రెడ్డి, హనుమంత రెడ్డి,ఫణెందర్,బొంగు రమేష్ గౌడ్, పి.రామేశ్,సుగ్రీవ చారి,పాపి రెడ్డి,గోపాల్ రెడ్డి,మమిడ్ల బాల్ రాజు,తీగ విఠల్ రావు, గౌరిగె వెంకటేశ్ సురేష్, నర్సింహ చారి,మహేష్ చారి,ప్రకాశ్,ఎసురి యాదగిరి,బజారు జగన్నాథ్ గౌడ్,అనిల్ రెడ్డి,దువ్వల రామేష్ రాం ప్రకాష్,రాజు రమేష్, చారి, గుముడెల్లి క్రిష్ణ, సంతోష్, సాయి, నర్సింగ్ రావు, మల్లేశ్, సుత్తి రెడ్డి, పాపయ్య గౌడ్, శివ కుమార్, ముదిగొండ రావి, అంజిరెడ్డి, కృష్ణ, చారి, శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణ, మొహన్, క్రిష్ణ రెడ్డి, పసుపు నెటి రమేష్,పవన్ కుమార్,వెంకటేశ్, భవాని శంకర్, సాయిరాం, సంతోష్, తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



**పెద్దపల్లి, జూలై 5 (నిఘా న్యూస్):** అక్రమ అరెస్టును ఖండించాలి. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, శుక్రవారం నిరుద్యోగ జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం, బొగ్గు బ్లాక్ ల వేలం ఆపాలని సిపిఎం పార్టీ నిర్వహించే కలెక్టరెట్ ముట్టడి కార్యక్రమాలకు వెళ్లకుండా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బందెల రాజు కుమార్ లను మంథని పోలీస్ లు సాయంత్రం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.రాత్రి అంత పోలీస్ స్టేషన్ లో ఉంచి మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని గ్రూప్ 2 లో ఖాళీగా ఉన్న మిగతా పోస్టులన్నీ భర్తీ చేయాలని డిసెంబర్ వరకు పరీక్షను పొడిగించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా ఉద్యోగ నియామకలో ఎలాంటి ప్రక్రియ ప్రారంభించకుండా గత ప్రభుత్వం మాదిరిగానే నిరుద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేసి ప్రవేట్ వ్యక్తులకు అప్పజెప్పడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాగును వేలం వెయ్యకుండా సింగరేణికే కేటాయించి, తెలంగాణలో సిరి సంపదకు నిలయమైన సింగరేణిని కాపాడాలని కోరారు. ఉద్యమకారులను ముందస్తుగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక మని విమర్శించారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బొగ్గు గనుల వేలం ఆపాలి

- శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ వేలం ఉపసంహరించు కోవాలి
- వామపక్ష పార్టీ నేతల డిమాండ్



**వనపర్తి, జూలై 5 (నిఘా న్యూస్):** శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలం వెయ్యడాన్ని ఉపసంహరించుకోవాలని వామపక్ష నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సిపిఎం, సిపిఐ,సిపిఐ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని అడిషనల్ కలెక్టర్ నాగేష్ కు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్,సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతులు మాట్లాడుతూ సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలం పాటల్లో పోటీ పడాలని నిర్ణయించడం సిగ్గుచేటని, శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రైవేటు సంస్థలకు అవకాశం ఇవ్వడం సరైంది కాదన్నారు.ఇప్పటికి నాలుగు బ్లాకులు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే మోడీ ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పాడని,మన రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయమన్నారు. క్రమంగా సింగరేణి సంస్థ బలహీనపడి మూతపడే వైపు మోడీ ప్రభుత్వం నెట్టబడుతుందని, ఈ ప్రయత్నం ప్రజలు అడ్డుకోవాలని అన్నారు.వేలం పాట కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనడం ఆశ్చర్యకరమన్నారు. సింగరేణి బొగ్గు బ్లాక్ వేలం వెయ్యొద్దని తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్ష పార్టీలను కలుపుకొని మోడీ దగ్గరకు తీసుకెళ్లాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, డి.బాల్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు రమేష్, పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య, మదన్ సిపిఐ జిల్లా నాయకులు మోచ, గోపాలకృష్ణ,సిపిఐ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్ వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోతుల మయంగా అంబేద్కర్ నగర్ రోడ్డు



**గోల్నాక, జూలై 5 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని న్యూ అంబేద్కర్ నగర్-లాల్ బాగ్ రోడ్డు పూర్తిగా గోతులమయంగా మారి స్థానిక ప్రజలు వాహనదారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. గతంలో ఈ ప్రాంతంలో ఉన్న రోడ్డును పూర్తిగా తవ్వి భారీ పైప్ లైన్ ఏర్పాటు చేసిన అధికారులు కొత్త రోడ్డును ఏర్పాటు చేయలేదు. దీంతో రోడ్డంతా గోతులమయంగా తయారై న్యూ అంబేద్కర్ నగర్,దుర్గా నగర్,లాల్ బాగ్ బస్తీల ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడే ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి స్కూల్ ఉండడంతో విద్యార్థులు సైతం రాకపోకలు సాగించడానికి నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లో ఈ ప్రాంతంలో వీధి దీపాలు లేక చీకట్లో రోడ్డు కనిపించగా రాకపోకలు సాగించే క్రమంలో గోతుల్లో పడి వాహనదారులు గాయాల పాలవుతున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. ఇటీవల ఓ వృద్ధుడు గోతిలో పడడంతో అతడి చేయి విరిగిపోయిందని వారు గుర్తు చేశారు. ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి తమ బస్తీలకు రాకపోకలు సాగించడానికి వీలుగా కొత్త రోడ్డును ఏర్పాటు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## బోనమెత్తిన ఎమ్మెల్యే దంపతులు





**పెద్దపల్లి, జూలై 5 (నిఘా న్యూస్):** కార్మికుల ఆహ్వాన మేరకు బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు ఓసిపి-3 ఖుషి భవన్ బోనాల జాతరలో బోనమెత్తిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు గోదావరిఖని ఈ రోజు ఓసిపి -3 ఖుషి భవన్ సింగరేణి కార్మికుల ఆహ్వాన మేరకు శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ వారి సతీమణి మనాలి ఠాకూర్ బోనాల జాతరలో పాల్గొని బోనమెత్తి అమ్మవారికి మొక్కులు సమర్పించుకొని రామగుండం నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని బోనం చెల్లించి కొబ్బరికాయలు కొట్టి మొక్కు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో సత్కరించారు. అదేవిధంగా అక్కడి జిఎంతో మాట్లాడుతూ డ్రైనేజీ రోడ్ల విషయంలో సమస్యలను పరిష్కారం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలయ్య గుట్టను.. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి

### అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు అన్నదానం



**వనపర్తి, జూలై 5 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాము కుటుంబ సమేతంగా తిరుమలయ్య గుట్టలో అభయాంజనేయ స్వామికి అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సబిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసంలో తిరుమలయ్య గుట్టపై వెలసిన శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, ప్రతి నెలలో చివరి శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. వనపర్తి నుండి పెబ్బేరు అటవీ ప్రాంత మార్గంలో 58 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఐదు గుంటల స్థలాన్ని కేటాయించి ఇక్కడ పర్యాటక కేంద్రంగా మార్చాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావును కోరుతున్నామని చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ఆడపడుచులకు పసుపు కుంకుమ సమర్పించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**ఉప్పల్, జూలై 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చిల్కానగర్ సంబంధించిన జి.కోదండ రావు అనారోగ్య సమస్యతో నిమ్స్ లో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ఐదు మంజూరు చేయించి, శుక్రవారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి కొంపల్లి బాలరాజ్ ఆగం రెడ్డి, ఈగ ఆంజనేయులు, ఆంజనేయులు, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, కావలి రామ్ పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్లు కట్టారు సౌకర్యాలు మరిచారు

- అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకుంటే ఆందోళన ఉదృతం
- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ హెచ్చరిక





**వనపర్తి, జూలై 5 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి సౌకర్యాలు కల్పించడం మర్చిపోయారని, అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోవడంలేదని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. శుక్రవారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో డబుల్ బెడ్రూం కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అందజేశారని, కానీ వారికి సౌకర్యాలు కల్పించడంలో విఫలం చెందారని విమర్శించారు. ఈ కాలనీలో మంచినీరు, సిసి రోడ్లు, వీధి లైట్లు, పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయని, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సమస్యలు పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, పలుసార్లు కమిషనర్, ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందారని ఆయన ఆరోపించారు. పట్టణంలో ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నారని, కానీ డబుల్ బెడ్రూం కాలనీలో పెద్ద పెద్ద గుంతలు పడి మడుగులుగా మారాయని, వాటి వల్ల దోమలు, పురుగులు, విష సర్పాలు తిరుగుతున్నాయని, కాలనీ ప్రజలు పాముల బెడదతో ఆందోళన చెందుతున్నారని వారు గుర్తు చేశారు. పాలకులు సమస్యలు పరిష్కరించకుంటే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ నుండి చెత్త ట్రాక్టర్ రాకపోవడంతో ఎక్కడపడితే అక్కడ చెత్తా,చెదారం కూరుకుపోయిందని, దీనివల్ల రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడ్డ పాలకవర్గం, ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి కాలనీలో ఏర్పడిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేదంటే ధర్నా, బంద్ కార్యక్రమాన్ని ప్రకటించి అఖిలపక్ష ఐక్యవేదిక తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు గంధం సుమన్ మాదిగ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, బొడ్డుపల్లి సతీష్, ఎండి.నిరంజన్, వినోద్, జమీర్,రఫిక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

### జిల్లా నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్



**శ్రీకాకుళం, జూలై 5 (నిఘా న్యూస్):** ఎంతో చైతన్యం కలిగిన జిల్లా శ్రీకాకుళం జిల్లా అని, అందరికీ అందుబాటులో ఉంటూ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయం, ప్రజల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అన్నారు. ఎక్కువ శాతం ప్రజలు జిల్లాలో వ్యవసాయం పైనే ఆధారపడుతున్నందున ఆ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడం తన తొలి ప్రాధాన్యత అని చెప్పారు. కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా మీడియా ప్రతినిధులతో సమావేశమై ఒక్కొక్కరిని పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన కొద్దిసేపు మాట్లాడారు. తనది మహారాష్ట్ర అని, ఇంజనీరింగ్ చదివి, 2016 ఐఏఎస్ బ్యాచ్ అధికారిగా రాష్ట్రంలో అడుగుపెట్టి గుంటూరు అసిస్టెంట్ కలెక్టర్ గా పని చేసి, తరవాత నూజివీడు సబ్ కలెక్టర్ గా తొలిసారి విధుల్లో చేరిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కాకినాడ, విజయవాడ లాంటి పెద్ద కార్పొరేషన్లకు కమిషనర్ గా పని చేశానని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం లాంటి అంశాలపై పక్కా ప్రణాళిక రూపొందించుకుని ఫలితాలు సాధిస్తామని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.

## విద్యార్థులకు చదరంగం పోటీలు



**బోడుప్పల్, జూలై 5 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. అలాంటి ప్రతిభను బహిర్గతం చేయాలనే ఉద్దేశంతో 30 సంవత్సరాలు పూర్తిచేసిన పల్లవి విద్యాసంస్థలు పాఠశాల అంతర్గత పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ లో చెస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొనడానికి వివిధ పాఠశాలల నుండి బాల బాలికలు హాజరయ్యారు. ఈ పోటీలను ప్రసాద్, శ్రీనివాస్ రావు, పీటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముందుగా దీప ప్రజ్వలనంతో ప్రారంభమై పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తదనంతరం పోటీలలో పాటించవలసిన నియమ నిబంధనలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తనూజ మాట్లాడుతూ చెస్ అనే క్రీడ కేవలం ఒక ఆటగా భావించకూడదని దీని వలన ఆలోచనశక్తి, జ్ఞాపక శక్తిని, ఆత్మ నిగ్రహతను పెంపొందిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన బాల బాలికలను పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్ అభినందనలు తెలియజేశారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటిన నేతలు



**మనోహరాబాద్, జులై 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కాలాకల్ లో త్యాగశీలి డాక్టర్.శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల్లో భాగంగా జులై 5, 6 తేదీల్లో రాష్ట్ర స్థాయిలోని నాయకులు, జిల్లా, మండలం మరియు పోలింగ్ బూత్ నాయకులు అందరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పలు రకాల పండ్ల మొక్కలను నాయకులు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేంద్రచారి, మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఎల్. ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు కుమ్మరి కృష్ణ, కాళ్ళకల్ గ్రామ అధ్యక్షుడు కొత్తూరు చిన్న మల్లేష్, బూత్ అధ్యక్షులు ఎల్ శేఖర్ గౌడ్, బిజెవైయం నాయకులు కుమ్మరి నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులు

- విద్యార్థి నాయకులను తక్షణమే విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**మేడిపల్లి, జూలై 5 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా గురువారం అర్థరాత్రి నుండి ఎటువంటి కార్యక్రమాన్ని పిలుపునివ్వకపోయినా పోలీసులు ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమ అరెస్టులు చేయడాన్ని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికై చొరవచూపకుండా అరెస్టులపై శ్రద్ధ వహిస్తున్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులను అరెస్ట్ చేయడం తగదన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు లెనిన్, రాజు, నెల్లి సత్య, రాష్ట్ర నాయకులు జనార్ధన్, రామరపు వెంకటేష్, రామగల్ల నరేష్, ప్రీతమ్ అంజలి కేశవ్ రవితేజ, వంశీ అరుణ్, బన్నీ ప్రణీత్, సంగం మధు, దత్తురెడ్డి, లక్ష్మణ్, పార్థసారథి గోపగాని రవి ఇంకా అనేక మంది విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఉచిత ఇసుక సరఫరా కార్మికులకు ఊతమిస్తుంది

### హర్షం వ్యక్తం చేసిన ఏఐటియుసి నాయకులు



శ్రీకాకుళం, జూలై 5 (నిఘా న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్మాణ రంగం ఊపందుకొనుటకు ఇసుకను ఉచితంగా సరఫరా చేయుటకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జిల్లా సమితి హర్షం వ్యక్తం చేసింది.శుక్రవారం శ్రీకాకుళం పొట్టి శ్రీరాములు మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు మాట్లాడారు.గత ప్రభుత్వం తెచ్చిన నూతన ఇసుక పాలసీ వలన ఇసుక సంక్షోభాన్ని సృష్టించి నిర్మాణ రంగం కుదేలు అయ్యిందని అన్నారు.పనులు లేక భవన నిర్మాణ కార్మికుల తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా కష్ట కాలంలో రవాణా సౌకర్యాలు లేక వందలు,వేల కిలో మీటర్లు కాలినడకన నడిచి సొంతూళ్లు చేరుకున్న కార్మికులను ఆదుకోవడంలో నాటి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. నాలుగు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను జగన్మోహన్ రెడ్డి నిలిపివేసి కార్మికులకు అయిదేళ్లుగా కష్టాల్లో ముంచేచారని ఆరోపించారు.బోర్డు ద్వారా అందించాల్సిన సంక్షేమ పథకాలను నిలిపివేసి 46 వేలు క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.ఇసుక ఉచితంగా సరఫరా చేయుటకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,జిల్లా మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు,కార్మిక శాఖ మంత్రిలకు కార్మికులందరూ తరుపున హర్షం వ్యక్తం చేశారు.ఉచిత ఇసుకతో పాటు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పెండింగ్ లో ఉన్న 46 వేల క్లెయిమ్స్ పరిష్కారానికి తక్షణమే నిధులు మంజూరు చేసి,కార్మికులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు టి.తిరుపతి రావు, ఏ.పి.భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చుక్క రాము,కార్మిక కర్షక ఐక్య కార్యాచరణ సమితి జిల్లా నాయకులు బలగ శ్రీరామ్మూర్తి,చింతు యర్రయ్యలు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**మోత్కూరు, జూలై 5 (నిఘా న్యూస్):** మోత్కూరు పట్టణంలో అతిధి బార్ వెనకాల కాలనీలో నిర్వహిస్తున్న పాత ఇనుప సామాను కేంద్రాన్ని కాలనీ నుంచి తొలగించాలని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ శుక్రవారం పరిశీలించిన అనంతరం పాత ఇనుప సామాను కేంద్ర యజమానికి ఆ స్థలాన్ని ఖాళీ చేయవలసినదిగా నోటీసు జారీ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానం



**గోల్నాక, జూలై 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ను గోల్నాక డివిజన్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గోల్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో నాయకులు ఒబేదుల్లా కొత్వాల్ ను కలిసి శాలువ పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ గోల్నాక డివిజన్ పరిధిలోని మైనార్టీల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా(అబ్బు), షేక్ మహ్మద్ అలీ, షేక్ ఫయాజ్, మహమ్మద్ షఫీ, మహమ్మద్ మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## వంశధార మరమ్మతులు చేపట్టి సాగు నీరు అందించండి



**శ్రీకాకుళం, జూలై 5 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం గోపినాధపురం గ్రామంలో ఉన్నటు వంటి వంశధార 49 ఆర్ లో 1ఆర్ కాలువ మరమ్మతులు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సారు నీరు అందించి రైతులకు ఆదుకోవాలని టెక్కలి మండల తెలుగు యువత మండల కార్యదర్శి సత్తారు మనోజ్ కుమార్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడుని కోరారు.శుక్రవారం నాడు 49 ఆర్ లో 1ఆర్ లో వంశధార కెనాల్ పనులను పూర్తి చేయడం వల్ల సుమారుగా 150 నుంచి 200 ఎకరాల సాగుభూములకు సాగునీరు అందుతుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా ఎటువంటి చర్యలు చేపట్టనందువలన ఆ కెనాల్ పూర్తి పూడికతో కూరుకుపోయిందని అన్నారు.చేరివీది ఊర ట్యాంక్ దరి శ్రీ కిల్లిపోలమ్మ తల్లి గుడి ఆవరణలో సుమారు 300 మీ. నుండి 400 మీటర్లు ఆక్రమణకు గురి అయింది. ఆ ఆక్రమణలు తొలగించి దాన్ని పూర్తిగా బాగు చేసి మా గ్రామంలో ఉన్నటువంటి సాగు భూమికి సాగునీరు అందించాలని టెక్కలి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కోరారు.ఈ కెనాల్ పూర్తి చేయడం వల్ల ఇంచుమించుగా 150 నుండి 200 ఎకరాలు భూమికి సాగు నీరంది పంటలు పుష్కలంగా పండించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గోపినాధపురం రైతులుజి బమ్మిడి మోహన రావు,దవల శ్రీను,సత్తారు శ్రీను,బమ్మిడి ధర్మా రావు,ధవల వెంకటరమణ, దవల కుశుడు,సత్తరు రమేష్ లు ఉన్నారు.

## కొనసాగుతున్న నిరంతర అన్నదానం

**వేములవాడ, జూలై 5 (నిఘా న్యూస్):** దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1166 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటి అన్నదాతలుగా అద్దంకి శ్రీలత సురేష్ దంపతులు, కీసరి మాధవి శ్రీనివాస్ దంపతులు, పాత పావని రాదాకిషన్ దంపతులు, సముద్రాల కల్పన శ్రీధర్ దంపతులు, చిన్నారి అనూష, చిరంజీవి సాయి, అమెరికా నుండి గుప్తదాత, జగిత్యాల వాస్తవ్యులు రుద్రంగి సుచిత్ర రాఘవేంద్ర శర్మ దంపతులు శాశ్వత అన్నదాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు కోరారు.




అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్. బెజ్జంకి రవీందర్ నాగుల చంద్రశేఖర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్,నక్క వేణు గౌండ ప్రసాద్ పసూల శ్రీనివాస్, సగ్గు రాహుల్, అద్దంకి సురేష్, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే మానవాళికి మనుగడ

### వన మహోత్సవంలో విప్ అడ్లూరి



**ధర్మపురి, జులై 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75 వ వన మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పెగడపెల్లి మండలం లింగాపూర్ గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో డబ్బులు ఖర్చు చేసి మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుంది. మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని నాటిన ప్రతి మొక్కను ఇంట్లో ఒక కుటుంబ సభ్యుడిగా చూసుకోవాలన్నారు.త్వరలోనే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని,రానున్న రోజుల్లో నేరుగా ప్రజలనే కలిసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా తమ కార్యాచరణ ఉంటుందనీ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఏ.ప్రేమ్ కుమార్ ధర్మారం మండల ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఐ.ప్రవీణ్ కుమార్ ప్రత్యేక అధికారి ఏ.ప్రేమ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

*ధర్మపురి జులై 5(నిఘా న్యూస్):*

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**మనోహరాబాద్, జులై 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకాల్ గ్రామ నాయకులు నిరుద్యోగ సమస్యపై ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం కొనసాగించే నేపథ్యంలో బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి మనోహరబాద్ పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లడం జరిగింది. ఈనిరసనలో రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, సందా ఐలయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు కమ్మరి నరేందర్ చారి, పాగాల అజయ్, సింగం శ్రీకాంత్, శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, బక్క వెంకటేష్ గౌడ్, కాళ్లకల్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, బీజేవైఎం జిల్లా నాయకులు కుమ్మరి నాగరాజ్, తదితరులు ఉన్నారు.



మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, కో అప్షన్ మెంబర్ జావేద్, డైరెక్టర్ లు పాల్గొని విజయవంతం చేశారు.

*-తూప్రాన్, జులై 5 (నిఘా న్యూస్):*

## రహదారుల నిర్మాణం ప్రారంభించండి



**మేడ్చల్, జులై 5 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామం 3వ వార్డులోని సీసీ రోడ్డు సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసుడు దేవక మహేష్ గ్రామ పంచాయతీ అధికారులను కోరారు.అదే విధంగా 6వ వార్డులో సైతం సీసీ రోడ్డు సక్రమంగా లేక తాము ఇబ్బందులకు గురవుతున్నట్లు కాలనీ వాసుడు మీరిదొడ్డి సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలోని కొన్ని వార్డులలో సీసీ రోడ్లు వేసి సమస్యలను పరిష్కరించినప్పటికీ మరికొన్ని వార్డులలో సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షాలు కురుస్తుండడంతో బుర్దమయమైన మట్టి రోడ్లతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని సీసీ రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ అధికారులకు అనేక సార్లు వినతిపత్రం వచ్చినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా గత మాజీ సర్పంచ్ బాబు యాదవ్ హయంలో గ్రామమంతటా సెంట్రల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం సీసీ రోడ్లను తవ్వి డ్రైనేజీలను నిర్మించారు.ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి మధును వివరణ కోరగా గ్రామస్తులు సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన విషయం వాస్తవమేనని అన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి,జెడ్పీ సీఈవో దిలీప్ కుమార్ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వికలాంగుల సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం






**అబ్దుల్లాపూర్ మెట్, జులై 5 (నిఘా న్యూస్):** వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ ఇన్చార్జి చెలిమండ్ల గోవర్ధన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఆరు వేలు, వృద్ధులకు, వితంతులకు నాలుగు వేల పెన్షన్ ఇవ్వాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు, వృద్ధులకు వితంతువులకు పెన్షన్ లు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన డిసెంబర్ 2023 నాటి నుండి పెంచిన పెన్షన్ లు ఇప్పించాలి. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించాలని వికలాంగుల హక్కుల చట్టం 2016 రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించి, రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు ఎల్. గోపాల్ ఆర్.వెంకటేష్ సుభద్రమ్మ చంద్రకళ, వర్ణ పవన్ సత్యనారాయణ, బసవరాజ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా నరేందర్



**చిగురుమామిడి, జులై 5 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ప్రత్యేక అధికారిగా బి.నరేందర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా వెటర్నిటీ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారిగా ఆయన పనిచేస్తున్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవి కాలం పూర్తవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మండలాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకున్న విషయం తెలిసిందే.స్థానిక సంస్థల్లో కులగణన చేపట్టేంత వరకు ఎన్నికలు నిర్వహించకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంలో సుమారు ఆరు నెలల వరకు మండలాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# బొగ్గు వేలం ఆపే వరకు పోరాటం

## కలెక్టరేట్ వద్ద లెఫ్ట్ ఆందోళన




**ఖమ్మం, జూలై 5 (నిఘా న్యూస్):** బొగ్గు బ్లాకుల వేలం నిలిపి వేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వామపక్ష పార్టీలు స్పష్టం చేశాయి. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం వేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ,సిపిఎం, సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ పార్టీల నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ఉవ్విళ్లు ఊరుతుందన్నారు.ఇప్పటికే ఖ్యాతిగడించిన సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఖనిజ సంపదను అప్పగించేందుకు పూనుకుందని వామపక్ష నేతలు ఆరోపించారు.వందేళ్ల పైబడి చరిత్ర కలిగిన సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు ఉత్పాదన జరుగుతుందని యేటా కోట్లాది రూపాయల లాభాన్ని ఆర్జిస్తున్న సింగరేణిని కాదని తెలంగాణలోని బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తున్నామన్నారు. తెలంగాణ పరిధిలోని బొగ్గు నిక్షేపాల వెలికి తీతను సింగరేణికే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సింగరేణి క్రమేపి నిర్వీర్యమైందని సింగరేణి నిర్వీర్యతకు పాలక వర్గాలే కారణమని వారు ఆపించారు. లక్ష మంది కార్మికులతో భాసిల్లిన సింగరేణి ఇప్పుడు 40 వేల మంది కార్మికులకు దిగజారిందని ఈ పరిస్థితి నుంచి సింగరేణిని పరిరక్షించాలంటే బొగ్గు బ్లాకుల కేటాయింపే ఏకైక మార్గమన్నారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు కేటాయించారని మరికొన్ని బొగ్గు బ్లాకులను కేటాయించాలని చూస్తే సహించబోమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్ కె జానిమియా, సిపిఎం నాయకులు నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీను, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు అవుల అశోక్, సివై పుల్లయ్య, కె.అర్జునరావు, సిపిఐ, సీసీఎం, న్యూడెమోక్రసీ నాయకులు ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, కింగు నర్సింహారావు,తాటి వెంకటేశ్వరరావు,సిహెచ్ సీతామహాలక్ష్మి, దండు ఆదినారాయణ, ఏపూరి రవీంద్రబాబు, శివరామకృష్ణ, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మీ నారాయణ,తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు,ఎనికి సైదులు, శ్రీనివాస్,బి.యాకయ్య, మీరా శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకగా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు

- దేవాలయం పరిసరాల్లో గోతులు తీసిన సిబ్బంది
- ఘటం ఊరేగింపు, బోనాల జాతర సందర్భంగా ప్రమాదాలు జరిగే అవకాశం



**అంబర్ పేట్, జూలై 5 (నిఘా న్యూస్):** అంబర్ పేట మహంకాళి అమ్మవారి దేవాలయం పరిసరాల్లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు నత్తనడకగా సాగుతుండడంతో బోనాల జాతర సందర్భంగా భక్తులు ఇబ్బంది పడే పరిస్థితులు నెలకొన్నాయి. ఆషాడ మాస బోనాల జాతర సమీపిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా దేవాలయ పరిసరాల్లో తీసిన గోతులను పూడ్చి మరమ్మతులను చేపట్టడం లేదు. ఈనెల 28, 29 తేదీలలో అంబర్ పేట మహంకాళి అమ్మవారి బోనాల జాతరను పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఈ జాతరకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. బోనాల జాతరలో భాగంగా ఈనెల 14వ తేదీ సాయంత్రం అమ్మవారి ఘటం ఊరేగింపు జరగనుంది. ఈ ఊరేగింపులో వేలాది మంది భక్తులు పాల్గొంటారు. వేలాది మంది భక్తులు పాల్గొనే అంబర్ పేట మహంకాళి అమ్మవారి జాతర సమీపిస్తున్న దేవాలయ పరిసరాల్లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు మాత్రం నత్త నడకగా సాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అమ్మవారి ఘటం ఊరేగింపు జరిగే పోతలింగన్న దేవాలయం చుట్టుపక్కల ఫ్లైఓవర్ నిర్మాణంలో భారీ గోతులను తీశారని, పరిస్థితి ఇలాగే ఉంటే అమ్మవారి ఘటం ఊరేగింపు సందర్భంగా భక్తులు గోతుల్లో పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా అమ్మవారి దేవాలయం నుంచి పోత లింగన్న దేవాలయానికి వెళ్లే దారి సైతం రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా పూర్తిగా గోతులమయంగా తయారైందని వారు తెలిపారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి, నేషనల్ హైవే అథారిటీస్ ఉన్నతాధికారులు స్పందించి అంబర్ పేట బోనాల జాతరను దృష్టిలో పెట్టుకొని ఫ్లైఓవర్ క్రింది భాగంలో పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



అబిడ్స్ లోని జీహెచ్ఎంసి సర్కిల్-16 అంబర్ పేట్ కార్యాలయంలో శుక్రవారం డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమన్వయ సమావేశంలో జిహెచ్ఎంసి, ట్రాఫిక్, జలమండలి, ట్రాన్స్కో, ఎస్బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అంబర్ పేట నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సకాలంలో పూర్తి చేయాలని డిసి సూచించారు.

*-అంబర్ పేట్, జూలై 5 (నిఘా న్యూస్):*

## హాఫ్ మారథన్ ను విజయవంతం చేద్దాం

### ట్రెస్మా హాఫ్ మారథాన్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రతినిధులు



**సిద్దిపేట, జూలై 5 (నిఘా న్యూస్):** ప్రస్తుత సమాజంలో ఒత్తిడితో కూడిన ఉరుకుల పరుగుల మానవ జీవితంలో శారీరక, మానసిక వికాసానికి నడక, రన్నింగ్, వ్యాయామం ఎంతో మేలు చేస్తాయని ట్రెస్మ అధ్యక్షుడు మోహన్ అన్నారు,అనంతరం సిద్దిపేట రెండవ ఎడిషన్ హాఫ్ మారథాన్ గోడపత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయం పూట అరగంట నుంచి గంటపాటు శారీరక శ్రమ చేయాలని సూచించారు. కరోనా ప్రభావ పరిస్థితుల అనంతరము చాలా మంది అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని,అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు వ్యాయామం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఉదయం పూట శారీరక వ్యాయామాలు చేయాలని సూచించారు. సిద్దిపేట హాఫ్ మారథాన్ కు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. వచ్చే నెల జూలై 28న సిద్దిపేటలో జరిగే రెండవ ఎడిషన్ హాఫ్ మారతాన్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తుల బాపురెడ్డి, సెల్వరాజ్ రవి,శ్రీనివాస్,రాజు,శ్రీకాంత్,భాస్కర్,చిన్న,శ్రీనివాస్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,రాజేందర్ రెడ్డి, రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

వారానికి రెండు సార్లు..

# పారిశుధ్య పనులను పర్యవేక్షించాలి



## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**పెబ్బేరు, జూలై 5 (నిఘా న్యూస్):** నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పెబ్బేరు మున్సిపాలిటీ, మండల పరిధిలోని గుమ్మడం,యాపర్ల గ్రామాల్లో ఉదయాన్నే పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను, ఆశా కార్యకర్తలను ఆదేశించారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ లో శానిటేషన్ పనుల్ని పరిశీలించారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది అటెండెన్స్ రికార్డులను పరిశీలించారు. పరిసరాల్లో నీటి నిల్వ,పాత టైర్లు తీసివేయాలని సూచించారు. ప్రత్యేక అధికారులు వారానికి రెండు సార్లు పర్యటించి పారిశుధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెబ్బేరు మండలం గుమ్మడం, యాపర్ల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు.విద్యార్థులతో మాట్లాడుతూ ఇళ్ల దగ్గర పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈవో యాదయ్య,జిల్లా హార్టికల్చర్ అధికారి సురేష్,ఆర్డీవో పద్మావతి, అడిషనల్ డీఆర్డీఓ నాగేంద్ర, డీఎల్పీఓ రఘునాథ్, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, ఏఈ రమేష్ నాయుడు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీ వేడుకలు



**మోత్కూరు, జూలై 5 (నిఘా న్యూస్):** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల జరిగిన బదిలీలలో వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బందారపు దుర్గాప్రసాద్,జి.మంజుల, గాదె వెంకటేశ్వర్లు,మర్రి లత,పుట్ట సైదులు,పోరెడ్డి అచ్చిరెడ్డి,మహమ్మద్ నిజాం,గుమ్మడెల్లి వెంకన్న, మహమ్మద్ ఫరూక్ లను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని వివరిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాల విడిచి వెళ్లినందుకు బాధగా ఉందని అయినా విధి నిర్వహణలో బదిలీలు తప్పనిసరి అని అంటూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఆదర్శ కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ, పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎం.సోమయ్య పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ గుజ్జ సోమ నరసయ్య ఉపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు,ఈ. రాంప్రసాద్ తాడూరు అంజయ్య ధర్మారం వెంకటయ్య,ఏ. వెంకటాచారి,కే.శ్రీనివాస్ బి.రామకృష్ణ,పిడి రాంరెడ్డి, జి.రవి,ఆర్ వెంకటాచారి, జి.లింగయ్య,టి. ఉప్పలయ్య, మర్రి జయశ్రీ.స్వప్న,కవిత, శ్రావ్య,లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బిజెపిని నిలువరించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ




**వనపర్తి, జులై 5 (నిఘా న్యూస్):** దేశంలో బిజెపిని నిలువరించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపైనే ఎక్కువగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ అన్నారు. శుక్రవారం వనపర్తిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం గోపాల్ అధ్యక్షతన జరిగింది. బాల నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ ఉదాసీనత వైఖరి వల్లే బిజెపి బలపడిందన్నారు. మహబూబ్ నగర్ ఎంపీ స్థానంలో సీఎం 8 సార్లు పర్యటించినా, కిందిస్థాయి క్యాడర్ నిర్లక్ష్యం కారణంగా 4,500 స్వల్ప ఓట్ల తేడాతో ఆ సీటు కాంగ్రెస్ చేజారటం అందులో భాగమన్నారు. సికింద్రాబాద్ లో అభ్యర్థి దానం నాగేందర్ గట్టిగా పని చేయలేదన్నారు. మల్కాజిగిరి లో వేరే ప్రాంతం అభ్యర్థిని పెట్టటం కాంగ్రెస్ కు మైనస్ గా మారిందన్నారు. ఇలా పలు చోట్ల వివిధ కారణాలు ఉన్నాయన్నారు. దేశంలో 400 స్థానాలు గెలుస్తామని ధీమాతో ఉన్న బిజెపి కేవలం 240 స్థానాలకే పరిమితమైందన్నారు. రామాలయం నిర్మించిన అయోధ్య ఎంపి స్థానంలో ఘోర పరాజయం చవి చూందన్నారు. అంతేగాక దేశంలోని ఆరు ప్రధాన దేవాలయాలు ఉన్న పార్లమెంటు సీట్లలో బిజెపి ఓడిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో వారణాసిలో నాలుగు లక్షల అరవై వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన నరేంద్ర మోడీ ఈ ఎన్నికల్లో కేవలం లక్ష 40 వేల ఓట్ల మెజార్టీతో మాత్రమే గెలిచారన్నారు. ఆలయాల కంటే తమ అవసరాలు ముఖ్యమని సాధారణ ప్రజలు భావించి ఓట్లు వేయటమే కారణమన్నారు. కాంగ్రెస్ ఒంటెత్తు పోకడ వల్ల మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, ఒడిస్సా తదితర రాష్ట్రాలలో చాలా సీట్లను ఇండియా కూటమి కోల్పోయిందన్నారు. సమిష్టిగా పనిచేసే ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బిజెపి ఈ ఎన్నికల్లో చేతికిలబడినప్పటికీ దాని మతతత్వ విస్తరణ సైదాంతిక పోరాటాన్ని ఆపలేదన్నారు. కమ్యూనిస్టు పార్టీల శక్తి తక్కువే అయినా దాన్ని నిలువరించే సైదాంతిక బలం కమ్యూనిస్టులతో ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 22,23,24 తేదీల్లో సిపిఐ రాష్ట్ర పార్టీ నిర్మాణ సభలు జరుగుతాయని గ్రామ, మండల జిల్లా నిర్మాణ సభలకు అనుగుణంగా జిల్లా నిర్మాణ సభలను ఆలోగా పూర్తి చేసుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ పనితీరుపై నివేదిక ఇచ్చారని, గ్రామ మండల, జిల్లా నిర్మాణ సభలను త్వరగా పూర్తి చేయలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.కళావతమ్మ, రాబర్ట్, మోష, జే.చంద్రయ్య, రమేష్, అబ్రహం శ్రీరామ్,గోపాలకృష్ణ, గోపాల్, ఏ.రవీందర్, శ్రీహరి, సీఎన్ శెట్టి, శాంతన్న బాలరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, జూలై 5 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి సీఎంఆర్ఎఫ్ పథకం అత్యవసర పరిస్థితిలో పేదలకు ఆపన్న హస్తంగా నిలుస్తున్నది శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంకు చెందిన బేబి ఆఫ్ ఆనమ్ ఫాతిమా అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ.75 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు చల్లా శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పరామర్శించిన స్పీకర్



**వికారాబాద్, జులై 5 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులో 18 మందికి వాంతులు విరేచనాలు కావడంతో వైద్యం నిమిత్తం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరగా, విషయం తెలుసుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆసుపత్రినీ సందర్శించి విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలించి, నేరుగా విద్యార్థులతో విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడారు. అందరికీ వైద్య సేవలు అందుతాయని, విద్యార్థులు అందరూ ఆరోగ్యవంతులు అవుతారని భరోసా కల్పించారు. వైద్యులను నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వెల్లడించారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో పరిశుభ్రత, ఆహార నాణ్యతను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీరితోపాటు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ఇంటి ఆవరణలో నీటి నిలువ ఉండరాదు

### ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



**ధర్మపురి, జులై 5 (నిఘా న్యూస్):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని కొత్తూరు గ్రామ ప్రత్యేక అధికారి,ధర్మారం ఎంపీడీవో ఐ.ప్రవీణ్ కుమార్ సూచించారు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో స్వచ్ఛ శుక్రవారం,డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి అధికారులకు తగు సూచనలు చేశారు.గ్రామంలోని పలు వార్డులను సందర్శించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు తాళ్ళ విజయ సాగల స్వప్న ఏఎన్ఎం మృణాళిని ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య ఆంజనేయులు ఆశా వర్కర్లు మంజుల, అమృత సీఏలు లక్ష్మీ, స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి



**అబ్దుల్లాపూర్ మెట్, జులై 5 (నిఘా న్యూస్):** పాము కాటుకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ పలీస్ స్టేషన్ పరిధి లో చోటుచేసుకుంది. పోలీసులు, మృతుని భార్య బిజిలి చైత్యన తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం లష్కర్ గూడ గ్రామానికి చెందిన బిజిలి ప్రవీణ్ కుమార్ (28) ప్రవీణ్ కుమార్ గత నెల 20వ తేదీన రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో అల్లే యాదయ్య వ్యవసాయ భూమికి వెళ్ళాడు. తరువాత ఇంటికి తిరిగి వచ్చిన ప్రవీణ్ కుమార్ అక్కడ పని బాగానే చేశానని తన కుడి కాలికి ఒక విష పాము కరిచిందని కుటుంబ సభ్యులకు తెలిపాడు. వెంటనే ప్రవీణ్ కుమార్ తండ్రి కిష్టయ్య ఇబ్రహీంపట్నం వెళ్లి చెట్ల ఆకులను తీసుకొచ్చి చికిత్స చేసి రెండు రోజులు ఇంటి దగ్గరే ఉన్నారు. అయినా ప్రవీణ్ కుమార్ కోలుకోక పోవడంతో మెరుగైన వైద్యం కోసం అతని కుటుంబ సభ్యులు వెంటనే హయత్ నగర్ లోని సన్రైజ్ హాస్పిటల్ కు తరలించారు. కాగా ఈనెల 3న (బుధవారం) డ్యూటీ డాక్టర్ సలహా మేరకు మరింత మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న ప్రవీణ్ కుమార్ శుక్రవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పాము కాటుకు తన భర్త చనిపోయాడని మృతుని భార్య బిజిలి చైత్యన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంపీటీసీని సన్మానించిన ఎమ్మెల్యే



**ధర్మపురి జులై 5 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక, నర్సింగపూర్ గ్రామాల ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి తన పదవి కాలం ముగిసిన సందర్భంగా ఆయన నిఘా న్యూస్ తో మాట్లాడుతూ మొదటగా ముఖ్యంగా నాకు ఎంపీటీసీగా అవకాశం కల్పించిన పత్తిపాక,నర్సింగాపూర్ నాయకంపల్లి తండా గ్రామ పంచాయితీల ప్రజలకు పాలకవర్గానికి, పంచాయతీ కార్యదర్శిలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియపరిచారు. ఐదు సంవత్సరాల పదవి కాలంలో పత్తిపాక – నర్సింగాపూర్ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలపై మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ఆనాడు ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ పథకాలు ప్రజలకు నిరుపేద కుటుంబాలకు అందే విధంగా చూడాలని ఆకాంక్షించారు. తోటి ఎంపీటీసీ సభ్యులతో ఎంపీడీవో,తహసిల్దార్ వివిధ హోదాలో ఉన్నటువంటి అధికారులతో సమన్వయంతో ఐదేళ్ల కాల పరిమితి పదవిలో ఎన్నో అనుభవాలు అనుభూతి పొందడం చాలా ఆనందం,గర్వంగా ఉందన్నారు.ఇక ముందు కూడా ఏ పదవిలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన ఉంటానని తెలిపారు. ఎంపీటీసీ పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పత్తిపాక ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డిని ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి, మెమొంటో అందజేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు అజయ్ పాల్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.

# కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



**చిగురుమామిడి, జూలై 5 (నిఘా న్యూస్):** హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జిల్లా పరిషత్ సమావేశంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ పై చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని దళిత బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి మాటలకు నిరసనగా చిగురుమామిడి మండల కేంద్రములో బస్టాండ్ వద్ద ధర్నా నిరహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి పార్లమెంటరీ విధానం మీద గౌరవం లేదని, వీధి రౌడీలా చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు. బలహీన వర్గాలంటే చులకన భావమన్నారు. ఉద్యమ కారుల మీద రాళ్లు రువ్వి, స్వార్ధ రాజకీయం కోసం పదవుల పార్టీ మారిన చరిత్ర నీదని, ఉద్యోగాలు పెట్టిస్తానని డబ్బులు వసూలు చేసిన మోసకారివని దుయ్య బట్టారు. ఎమ్మెల్యేగా గెలిపించకుంటే కుటుంబ సభ్యులం సామూహికంగా విషం తాగి చస్తామని బ్లాక్ మెయిల్ చేసి గెలిచినోడివని ఏద్దేవా చేశారు. బహుజన బిడ్డకు బేషరుతుగా క్షమాపణ చెప్పకుంటే గ్రామల్లో తిరుగనివ్వమని, రాజకీయ గోరీ కడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి అంజయ్య, బోయిని వంశీకృష్ణ, జిల్లా ఫిషరీష్ డైరెక్టర్ జక్కుల బాబు, సొసైటీ అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్, గట్టు శ్రీనివాస్, పెసరు శ్రీనివాస్, దొబ్బల బాబు, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, గందే రమేష్, కూరెళ్ళ కిషోర్, గట్టు రంజిత్, కూన బిక్షపతి, గట్టు సతీష్, గాజుల రాజు, పొగాకు రమేష్, గుజ్జుల రాజు, పొన్నం వెంకట్రాజయ్య, పొన్నం కనకయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ టవర్లను తొలగించాలి



### కాలని యూత్ ప్రసిడెంట్ ప్రదీప్ జైన్

**సంగారెడ్డి, జులై 5 (నిఘా న్యూస్):** ప్రజల ఆరోగ్యాలను దెబ్బ తీసే సెల్ ఫోన్ టవర్స్ నిర్మాణం వెంటనే నిలిపి వేయాలని సదాశివపేట 14 వార్డు యూత్ ప్రసిడెంట్ ప్రదీప్ జైన్ ప్రభుత్వం డిమాండ్ చేశారు.శుక్రవారం 14 వార్డు ప్రజలతో మున్సిపల్ కమిషనర్, పట్టణ సిఐకి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేట 14 వార్డులో డబ్బుల కోసం కక్కుర్తి పడుతూ మఠం రచన్న అనే వ్యక్తి నాలుగు అంతస్తుల బిల్డింగ్ పై సెల్ టవర్ నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. ఈ సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయడం ద్వారా వార్డులో ప్రజలు అనేక మానసిక రోగాల బారిన పడుతారని తెలిపారు. సేల్ పోన్ టవర్ నుంచి వెలువడే రేడియేషన్ వైబ్రేషన్ ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలు దెబ్బ తింటాయని పేర్కొన్నారు. పుట్ట బోవు పిల్లలు అవిటి వారవుతున్నరని తెలిపారు.చిన్న పిల్లల మానసిక స్థితి లోపిస్తుందని తెలిపారు. పకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో పిడుగు పాటుకు రేడియేషన్ వల్ల ఇంట్లో ఉన్న టివిలు ఫ్రిజ్ కాలి పోతాయని తెలిపారు. చుట్టూ పక్కల ప్రాంతాలు విద్యుత్ షాక్ గురైయ్యే ప్రమాదం ఉందని అన్నారు. వర్ష కాలంలో ఈదురు గాలులు ఏర్పడి నప్పుడు ఐరన్ రాడ్స్ కూలి బస్తి ప్రజలపై పడే అవకాశం ఉందని తెలిపారు. అనేక మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని తెలిపారు. ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఇండ్లపై ఈ సెల్ టవర్ ఏర్పాటు చేయరాదని నియమాలు ఉన్నవని తెలిపారు. వాటిని తుంగలో తొక్కి తమ వ్యక్తి గత స్వార్ధం కోసం పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పట్టణ%శీ%లో ఇండ్లపై గతంలో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ టవర్ తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషన్ స్పందించి పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో వార్డు ప్రజలు శివ సాగర్ చేంద్ర శేఖర్ బాను ప్రకాష్ నవీన్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ తో వైద్య విద్యార్థుల అస్వస్థత

### సురభి మెడికల్ కళాశాలలో శుభ్రత కరువు

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన




**సిద్దిపేట, జూలై 5 (నిఘా న్యూస్):** నాణ్యమైన బోధన, భోజనం అంటూ చెప్పి విద్యార్థుల వద్ద కోట్లాది రూపాయల ఫీజులు వసూల్ చేస్తున్న సురభి మెడికల్ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా కుళ్లిపోయిన కూరగాయలతో నాసిరకం భోజనం పెట్టి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సురభి మెడికల్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కళాశాల సిబ్బంది వడ్డించిన భోజనం తిన్న పదిహేను మంది విద్యార్థులు అస్వస్థకు గురైన విషయాన్ని బైటకు పొక్కకుండా చేసిన సురభి మెడికల్ కళాశాల యాజమాన్యం ప్రయత్నాలు విఫలమై, విద్యార్థుల తల్లిదండ్రులకు చేరింది. వెంటనే వారు సురభి మెడికల్ కళాశాలకు చేరుకొని యాజమాన్యాన్ని నిలదీస్తూ వారి నిర్లక్ష్యాన్ని తప్పుపడుతూ ఇలా మండిపడ్డారు. లక్షల ఖర్చు పెట్టి ఎంబిబిఎస్ చదివించాలనుకున్న తల్లిదండ్రుల ఆశలను నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్న కళాశాల తీరును మార్చుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఉన్నంత వైద్య చదువులను పూర్తి చేసుకొని సేవలందించేందుకు సిద్ధం అవుతున్న మా పిల్లల దుస్థితిని చూస్తుంటే సిద్దిపేట అర్బన్ పరిధిలోని మిట్టపల్లి శివారులో ఉన్న సురభి ఎంబిబిఎస్ కళాశాలలో చదువుతున్న పిల్లల ఆశలు అడియాసలయ్యే విధంగా ఇక్కడున్నాయంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు.ఇదే విషయమై కొంతమంది మీడియా ప్రతినిధులు విద్యార్థులను ఆరా తీయగా ఆహారం వికటించి ఆరోగ్యం క్షమించిందని తెలిపారు మీడియా ప్రతినిధులు హాస్టల్లో బోజనశాలను పరిశీలించగా కాలం చెల్లిన ఆహార పదార్థాలు, వాడుతూ కుళ్ళిపోయిన కూరగాయలతో, వాడిన వంటనూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారు. వంట చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించడం లేదు. ఇలాంటి కళాశాలపై అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్లనే కళ్ళుచేదిరే ఘటనలు తరచు జరుగుతున్నాయని పలు విద్యార్థి సంఘాలు మండి పడుతున్నాయి. ఇప్పటికైనా కళాశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## రిజర్వ్ సిబ్బంది కవాతు స్వీకరించిన కమిషనర్



**విశాఖపట్నం, జూన్ 5 (నిఘా న్యూస్):** విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి శుక్రవారం ఆర్మ్డ్ రిజర్వు మైదానంలో సిబ్బంది కవాతును స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందితో కలవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు ఏఆర్ ఫోర్స్ చాలా ముఖ్యమైన ఆస్తి అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య ఉన్నప్పుడు బందోబస్తు అవసరం ఉన్నప్పుడు ఒక ఆయుధంలా పని చేస్తుందన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

### మాజీ జెడ్పీ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి



**పెబ్బేరు, జూలై 5 (నిఘా న్యూస్):** ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని వనపర్తి జిల్లా మాజీ జెడ్పీ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి అన్నారు.పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు మరియు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు శుక్రవారం సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అనంతరెడ్డి, నాగరాజు,రజని, బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్,ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి,బాలమ్మ,శ్రీధర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన విద్యాకార్యక్రమాలను, విద్యార్థులకు ఆటపాటల ద్వారా విద్యనేర్పిన తీరుతెన్నులను గుర్తుచేసి ఉపాధ్యాయ వర్గంలో వారు ఆణిముత్యాలని ప్రశంసల జల్లు కురిపించారు.ఏ పాఠశాలలో పని చేసినా మన్ననలు పొందాలన్నారు.ఉద్యోగ జీవితాల్లో బదిలీలు సాధారణమని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల వికాసానికి చేసిన సేవలు అద్భుతమన్నారు. బదిలీపై వెళ్తున్న పాఠశాలల్లో కూడా ఇలాగే కష్టపడి పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికోసం కృషి చేయాలన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని,అలాంటి మన దేశ భవిష్యత్తును మార్చే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నందున గర్వపడాలని, వారి సేవలను కొనియాడారు.అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పామాయిల్ లారీ బోల్తా



**దమ్మపేట, జూలై 5 (నిఘా న్యూస్):** మనం పబ్లిక్ లోకి వచ్చిన తర్వాత రెండు ఉంటాయి (నిఘా న్యూస్) అశ్వారావుపేట ఖమ్మం హైవేలో ఓ ట్యాంకర్ బోల్తా పడింది. కాకినాడ నుండి హైదరాబాద్ కు 20 వేల లీటర్ల పామాయిల్ క్రూడ్ ఆయిల్ తో వెళ్తుండగా దమ్మపేట మండలం గున్నేపల్లి వద్ద ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి హైవే పక్కన అరటి తోటలో కి దూసుకు పోయి తిరగబడి పోయింది. ట్యాంకర్ నుండి వేరుశనగ నూనె కారిపోతుందంటూ ప్రచారం జరగడంతో స్థానికులు మొత్తం ఒక్కసారిగా నూనె కోసం ఎగబడ్డారు. గిన్నెలు,డబ్బాలు, క్యాన్ లతో నూనె పట్టడం కోసం పోటీ పడ్డారు. అది క్రూడ్ ఆయిల్ అని, వంటకు వినియోగించే నూనె కాదంటూ పోలీసులు ఎంత చెప్పినా వినకుండా కారిపోతున్న నూనె కోసం పోటీపడి క్రూడ్ ని తీసుకువెళ్లారు.

## జీవన విధానానికి దిక్సూచి రామాయణం

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి





**నంద్యాల, జూలై 5 (నిఘా న్యూస్):** మానవునిగా జన్మించిన ప్రతి వ్యక్తి ఎలా నడుచుకోవాలో తెలుసుకుని, బ్రతుకుకు ఒక పరమార్థాన్ని చేకూర్చేది శ్రీమద్రామాయణమని పేర్కొన్నారు. మానవుడు ఆదర్శ జీవిగా ఎలా తయారు కావాలో రామాయణం నుండి నేర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోస్పాడులోని శ్రీ సోమనందీశ్వర స్వాగతం దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ వికాస రాష్ట్ర సంయోజక్ వడ్ల తిరుపతయ్య, శ్రీసోమ నందీశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీకంఠ నందీశ్వర శర్మ, గ్రామ సర్పంచ్ పరదేశి ప్రమీల బాలన్న, గ్రామవికాస భారతి నంద్యాల జిల్లా అధ్యక్షులు చిలంకూరి నాగరాజేశ్ కుమార్ రెడ్డి, అర్చకులు చింతకుంట సురేశ్ శర్మ, కె.చిన్నగురప్ప, డొల్లు తిమ్మయ్య, కె.సుబ్బరాయుడు, జి.కృష్ణుడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హస్తినాపురంలో అమావాస్య అన్న ప్రసాదం



**బాలాపూర్, జూలై 5 (నిఘా న్యూస్):** హస్తినాపురం శ్రీ దుర్గా పోచమ్మ గుడి ఆలయం వద్ద వాసవీ ఫ్రెండ్స్ గ్రూప్ హస్తినాపురం ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవీ మాత అనుగ్రహముతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. తమ సంపాదనలో ఎంతో కొంత దాన ధర్మాలకు కేటాయించాలని కోరారు. సుమారు 500 మందికి భోజనాన్ని అందిస్తున్నారు. స్నేహితులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు.

## పంచాయతీలను గాలి కొదిలేసిన స్పెషల్ ఆఫీసర్లు



**ఇల్లందు, జూలై 5 (నిఘా న్యూస్):** సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్లను పంచాయతీలకు నియమించిన విషయం తెలిసిందే. బాలాజీ నగర్ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కు సీజనల్ వ్యాధులపై పట్టింపు ఉండదా,అసలే వర్షాకాలం మలేరియా డెంగ్యూ వైరల్ ఫీవర్ ఇతర వ్యాధులు ప్రబలకుండా స్పెషల్ డ్రైవ్ చేయాలి కానీ అవేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు అంటూ ఆగ్రహిస్తున్న ప్రజలు. పంచాయతీలలోరోడ్ల వెంట చెత్తాచెదారం పేరక పోయిందంటున్నారు. బ్లీచింగ్ చల్లించడం దోమల మందు ఫాగింగ్ చేయించడం ఇవన్నీ ఎటు పోయాయంటూ ప్రశ్నిస్తున్నారు. పంచాయితీలలో పారిశుద్ధ నిర్వహణఎటు పోయింది. పంచాయితీలను గాలి కోదిలేసింద్రంటూ పలువురు ఆగ్రహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల మందు ఫాగింగ్ చేయాలని కాలువల వెంట బ్లీచింగ్ చల్లించాలని అధికారులను కోరుతున్నారు.

## ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




**హైదరాబాద్, జూలై 5 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా పరిధిలో చేపడుతున్న ప్రభుత్వ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వైద్య కళాశాల అనుసంధానంగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో తగిన సదుపాయాలు కల్పించి త్వరితగతిన నూతన ఆసుపత్రిలో వైద్య సేవలు అందేటట్లు చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై మాట్లాడుతూ వైద్య కళాశాల అనుసంధానంగా నూతనంగా నిర్మించిన ఆసుపత్రిలో నీటి సౌకర్యం, మౌలిక వసతులను కల్పించి, నూతన వైద్య కళాశాల ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు త్వరితగతిన ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పత్తికుంట పూడిక తీత పనులు షురూ



**రాజేంద్రనగర్, జూలై 5 (నిఘా న్యూస్):** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని పత్తికుంట పూడిక తీత పనులను మున్సిపల్ అధికారులు శుక్రవారం చేపట్టారు. ఈ పనులను అర్బన్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వై.శ్రీధర్, డివిజన్ బిజెపి అద్యక్షులు బాబురావు, భాస్కర్ యాదవ్, తోండుపల్లి మల్లేష్, పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ముగించుకుని నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించడంలో ప్రతి ఏడు నిమగ్నం అవుతామని అన్నారు. అందులో భాగంగానే పత్తికుంట పూడిక తీత చేపట్టాలని గత నెలలో జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రాన్ని అందజేసి కోరడంతో సర్కిల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిశారని దీంతో పత్తికుంట పూడిక తీత పనులను చేపట్టారని అన్నారు.దగ్గరుండి పనులను పర్యవేక్షించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరి జంగయ్య భీమయ్య,తదితరులు ఉన్నారు.

## సీఎంఫ్ బ్రాండ్ అంబాసిడర్ గా రష్మిక



**హైదరాబాద్, జూలై 5 (నిఘా న్యూస్):** ప్రముఖ టెక్నాలజీ కంపెనీ నథింగ్ సబ్ బ్రాండ్ ఐన 'సీఎంఫ్' బ్రాండ్ అంబాసిడర్ గా సినీ నటి రష్మిక మందన్నతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు నథింగ్ ఇండియా ప్రెసిడెంట్ విశాల్ భోలా శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సీఎంఫ్ ఉత్పత్తుల కోసం బ్రాండ్ అంబాసిడర్ గా రష్మిక డిజిటల్, ప్రింట్, టీవీసీ కాంపైన్స్ లో ప్రముఖంగా కనిపిస్తుందన్నారు. ఈనెల 8న పలు సీఎంఫ్ ఫోన్ మోడల్స్ తోపాటు వాచ్ ప్రో-2, బడ్స్ ప్రో-2 కూడా విడుదలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# కుక్కల బెడద నుండి కాపాడాలి

### చికెన్ వ్యర్థాలు ఏక్కడ పడితే అక్కడ వేయరాదు

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, జూలై 5 (నిఘా న్యూస్):** జిల్లాల్లో ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ జిల్లా పశువర్ధక ఎనిమల్ అస్పెండరి సంబధిత శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ మున్సిపల్ అధికారులు, బ్లూ క్రాస్, నవోదయ పెట్ సొసైటీ ఏనిమల్ కేర్ సొసైటీలు, వీధి కుక్కల సంరక్షణ కుటుంబ నియంత్రణ కుక్కల గణాంకాలు ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వీధి కుక్కల వలన జరిగిన ప్రమాదాలు రాబోయే రోజులలో జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీ లల్లో మటన్ చికెన్ షాప్స్ యజమానులు తగిన జాగ్రతలు తీసుకొనేలా చర్యలు ఉండాలని తెలిపారు.ఏక్కడ పడితే అక్కడ మటన్ చికెన్ వ్యర్థ పదార్థాలు పడ వేయకుండ కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాల్లో మున్సిపాలిటీలు గ్రామాలు పరిధిలో వీధి కుక్కల దాడల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని అన్నారు.వీధి కుక్కలకు తప్పనిసరిగా కుటుంబ నియంత్రణ కుక్కల లో పునరుత్పత్తి జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి కుక్కలు సంఖ్య నియంత్రించడానికి 100 శాతం ఫెర్టిలైజేషన్ చేయాలనిఆదేశించారు. పశు సంవర్ధక శాఖ, ఏనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా సూచనల ప్రకారం వివిధ విధానాలు రూపొందించాలని జిల్లా పశు వర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల పరిధిలో శానిటేషన్ పరంగా డోర్ టు డోర్ సేకరించె లని చర్యలు చేపట్టాలని మాంసం దుకాణాలు, ఫంక్షన్ హాళ్ల వారు మాంసాహారాన్ని ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై పడేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కాలనీ, బస్తీ, పట్టణ సంక్షేమ సంఘాలను భాగస్వామ్యంతో వీధి కుక్కలకు త్రాగు నీరు ఆహారం అందించే దత్తతతీసుకునేటి వంటిచర్యలు పరిశీలించాలనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా పశువర్ధక శాఖ అధికారి రవీందర్ ప్రవల్లిక బ్లూ క్రాస్, యాదగిరి నవోదయ పెట్ సొసైటీ రాజేందర్ అనిమల్ కేర్ సొసైటీ మునిసిపల్ కమిషనర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు అతిసార వ్యాధి

### విద్యార్థులందరికీ నాణ్యమైన వైద్య సేవలు

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య



**వికారాబాద్, జూలై 5 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా పరిధిలోని అనంతగిరిపల్లి శివ రెడ్డి పేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వాంతులు, విరేచనాలతో బాధపడుతూ గురువారం రాత్రి నుండి శుక్రవారం వరకు 18 మంది విద్యార్థులు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వైద్య సేవలు పొందుతున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆర్ఎంఓ డా. వెంకటరమణ వెల్లడించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ వాంతులు విరేచనాలతో 18 మంది విద్యార్థులు ఆసుపత్రికి చేరగా ఇప్పటివరకు 12 మంది విద్యార్థులకు డాక్టర్లు వైద్య సేవలు అందించడంతో వారు ఆరోగ్యంతో గురుకులానికి చేరుకున్నారని తెలిపారు. ఇంకా, 6 మంది విద్యార్థులకు వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు. వాంతులు, విరోచనాలు అయితే అతి సారా వ్యాధిగా పరిగణించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ అతిసార వ్యాధి కలుషిత ఆహారం వలన సోకిందా, కలుషిత నీటితో సంక్రమించింద అనేది వైద్య పరీక్షల ద్వారా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులందరికీ వైద్య సేవలు అంది అందరూ ఆరోగ్యవంతులవుతారని విద్యార్థులకు భరోసా కల్పించారు. విధులలో ఉన్న జనరల్ మెడిసిన్ డాక్టర్ శ్రావ్య విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు.

# సత్వర న్యాయం జరిగేలా విచారణ చేపట్టాలి

### వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి



**వనపర్తి, జూలై 5 (నిఘా న్యూస్):** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి అన్నారు.శుక్రవారం వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పలు కేసుల వివరాలను గురించి ఎస్సై జయన్న, రామరాజులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే భాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాద్యతగా వ్యవహారించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రిసెప్షన్ వర్టికల్ రికార్డును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు రోజువారి పురోగతి సిసిటిఎన్ఎస్ నందు అప్లోడ్ చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఎస్సైలు ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలి




### వికారాబాద్ పట్టణంలో ఏబీవీపీ ధర్నా

**వికారాబాద్, జూలై 5 (నిఘా న్యూస్):** ఇంతవరకు అందని ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపి జిల్లా కన్వీనర్ హరీష్ రావు మండిపడ్డారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపి జిల్లా కన్వీనర్ హరీష్ రావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 7 వేల 200 కోట్లకు పైగా ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చెయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు కళాశాలల యజమాన్యం ఫీజులు చెల్లించాలంటూ ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్, విడుదల కాక కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం సైతం విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుందని బాధను వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల బతుకులు బాగుపడటం లేదని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి పరిషత్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ఘాటుగా హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణను సాధించుకున్నా, గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోవడంతో ఏబీవీపీ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి గత ప్రభుత్వాన్ని గద్దె దింపిందని గుర్తు చేశారు. కొత్తగా ఏర్పడిన ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల పక్షాన ఉండకుండా, విద్యార్థి వ్యతిరేక పోకడలకు పోతే సహించలేమని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు ఏబీవీపీ ముఖ్య నాయకులైన ముందస్తుగా అరెస్టు చేసినప్పటికీ తదితరులు విజయవంతం చేశారు.

# వలిగొండలో బిజెపి నాయకులు అరెస్టు



**వలిగొండ, జూలై 5 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శుక్రవారం బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్నా వలిగొండ మండలం బీజేపీ, బీజేవైఎం నాయకులని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. వలిగొండ బీజేపీ మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించమని కలెక్టర్ కార్యాలయం ధర్నాకు వెళ్తున్న నాయకులను ఈ చాతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తూ అధికారంలోనికి వచ్చి ఏడు నెలలు పూర్తవుతున్న జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను ఇలా మోసం చేస్తున్నారని అన్నారు. ఈ చేతగాని ప్రభుత్వం కొనసాగడానికి అర్హత లేదు ఈ ప్రభుత్వం మీద కొట్లాడడానికి బీజేపీ ,బీజేవైఎం నిరంతరం పోరాడుతూనే ఉంటుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు. అరెస్ట్ అయిన బీజేపీ, బీజేవైఎం వలిగొండ మండలం నాయకులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో నిరసనలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ బీజేవైఎం నాయకులు కనతల అశోక్ రెడ్డి,మందుల నాగరాజు దయ్యాల వెంకటేష్, బర్ల మల్లేశం, పాతకోట నరేష్ అవనగంటి శివ మైసొల్ల హరీష్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పత్తికుంట పూడిక తీత పనులు షురూ



**రాజేంద్రనగర్, జూలై 5 (నిఘా న్యూస్):** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని పత్తికుంట పూడిక తీత పనులను మున్సిపల్ అధికారులు శుక్రవారం చేపట్టారు. ఈ పనులను అర్బన్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వై.శ్రీధర్, డివిజన్ బిజెపి అద్యక్షులు బాబురావు, భాస్కర్ యాదవ్, తోండుపల్లి మల్లేష్, పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ముగించుకుని నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించడంలో ప్రతి ఏడు నిమగ్నం అవుతామని అన్నారు. అందులో భాగంగానే పత్తికుంట పూడిక తీత చేపట్టాలని గత నెలలో జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రాన్ని అందజేసి కోరడంతో సర్కిల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిశారని దీంతో పత్తికుంట పూడిక తీత పనులను చేపట్టారని అన్నారు.దగ్గరుండి పనులను పర్యవేక్షించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరి,జంగయ్య భీమయ్య,తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి అక్రమ అరెస్టుల ఖండన




**వలిగొండ, జూలై 5 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణ కేంద్రంలో యాదాద్రి భువనగిరి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ని అర్ధరాత్రి అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం. విద్యార్థి యువజన నాయకులపై రాష్ట్ర వ్యాప్తంగా అర్ధరాత్రి సమయాన అరెస్టులు కొనసాగించడం జరిగినది. ఎలాంటి ముట్టడి, బందు పిలుపులు లేకున్నా విద్యార్థి యువజన సంఘాల నాయకుల రాష్ట్ర వ్యాప్తంగా అర్ధరాత్రి సమయాన అరెస్టులు చేయడం జరిగినది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో స్నేహ పూరితం ఉన్నప్పటికీ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులను వాళ్ల ఇంటి వద్ద నుండి అక్రమంగా అర్ధరాత్రి అరెస్టులు చేసినారు.ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఎర్ర కిరణ్ మేడి దేవేందర్ లు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## పోచారం కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఈటల

### ఎన్ టీ పీ సీ చౌరస్తా వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి



**ఘట్ కేసర్, జూలై 5 (నిఘా న్యూస్):** ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పార్టీలకతీతంగా నిరంతర సహకారం అందిస్తానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజాప్రతినిధులదే కీలక పాత్ర ఉంటుందని, ప్రజాప్రతి నిధులందరూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసినప్పుడే గుర్తింపు ఉంటుందని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రజా ప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించి పరిష్కరించాలన్నారు. ప్రధాన సమస్యలైన విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్ టీ పీ సీ చౌరస్తా వద్ద బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని, మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కౌన్సిల్ సభ్యులు ఎంపీ ఈటలను కోరారు. అనంతరం కోటి 93 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తోట అర్చన



**కామారెడ్డి, జూలై 5 (నిఘా న్యూస్):** పిట్లం జూలై 5 (నిఘా న్యూస్) జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదినం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సతీమణి తోట అర్చన ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు ప్రముఖ హాస్పిటల్స్ కు చెందిన వైద్య నిపుణులచే రక్త పరీక్షలు, బి.పి. పరీక్షలు, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్స్ - రే ఆండ్ ఇ.సి.జి, దంత పరీక్షలు సాధారణ పరీక్షలు నిర్వహించారు. చిన్న పిల్లలకు, స్త్రీలకు ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు ఇవ్వడం జరిగింది. అర్చన ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు భోజన సౌకర్యం కల్పించారు.

## దేవాలయంలో మొక్కలు నాటిన నేతలు



**వరంగల్, జూలై 5 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల 43వ డివిజన్లో శుక్రవారం సత్య సాయి నగర్ కాలనీలో ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో పూజారి రమణాచారి అమ్మవారికి అభిషేకాలు, అలంకరణ చేసి ఆలయ కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణి చేసారు. అనంతరం గుడి ఆవరణలో బోరిగం కుమార్ 25 పూల మొక్కలను దాతగా ఇచ్చారు. వాటిని గుడి ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రంగశాయిపేట కాలనీలా డెవలప్మెంట్ అధ్యక్షుడు కర్నే రవీందర్ ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస గుప్త కాలనీవాసులు అనుమాసు రాంబాబు తరగాల శ్రీధర్ విజేందర్ రెడ్డి రాజు రాజేశ్వర్ ఉదయ్ కుమార్ రుత్విక్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

